కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : మంగళవారం 13 ఆగస్టు, 2024
సంపుటి: 14, సంచిక: 130, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## వయనాడ్‌లో ముక్కలు ముక్కలుగా మృతదేహాలు



**నీటి స్థాయి తగ్గడంతో బయటకు వస్తున్న మృతదేహాలు**

**ఇంకా ఆచూకీ తెలియని 130 మంది జాడ**

వయనాడ్ ఆగస్ట్ 12(నిఘా న్యూస్) కనీ వినీ ఎరుగని విలయాన్ని చూసిన వయనాడ్‌లో ఇంకా విషాదకర పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటికే -వివరాలు 2లో



2

## రాహుల్ ప్రమాదకర వ్యక్తి

**సినీ నటి, భాజపా ఎంపీ కంగనా రనౌత్**

## జగన్ ఒక్కడికి ... 900 మందితో భద్రత కావాలంట



**స్నేహ బ్లాక్‌లో చంద్రబాబును ఉంచిన గది పరిశీలన**

**జైలులో అసౌకర్యాలపై ఉద్వేగానికి గురైన హోంమంత్రి అనిత**

రాజమండ్రి ఆగస్ట్ 12(నిఘా న్యూస్) వైకాపా అధ్యక్షుడు జగన్ సెక్యూరిటీని తాము తగ్గించలేదని భద్రత కుదించారంటూ ఆయన అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. 'సెక్యూరిటీ లేకపోతే ప్రజలు దాడి చేస్తారని జగన్ భయపడుతున్నారని అన్నారు. సిఎంగా ప్రజలను పట్టించుకోలేదని, ఇప్పుడేమో ప్రజల్లోకి రాలేక పోతున్నారని -వివరాలు 2లో

## పర్యాటక కేంద్రాలకు ప్రాధాన్యత



**బౌద్ధ స్థూపం, భక్త రామదాసు జన్మస్థలం, పాలేరు రిజర్వాయర్ మూడింటినీ పర్యాటక కేంద్రాలుగా మారుస్తం**

**డీపీఆర్ సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశం**

ఖమ్మం ఆగస్ట్ 12(నిఘా న్యూస్) నేలకొండపల్లిలోని బౌద్ధ స్థూపం ఒకటో శతాబ్దం నాటిదని, 8 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ స్థూపం దక్షిణ భారత దేశంలోనే పెద్దదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం ఆయన మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ రఘురామిరెడ్డితో కలిసి బౌద్ధస్థూపాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ బుద్ధిస్ట్ మ్యూజియం ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు చెప్పారు. అండర్ గ్రౌండ్లో ఆనాటికి సంబంధించిన శిలలు -వివరాలు 2లో

## పెట్టుబడుల వేటలో... రేవంత్ విజయం

**వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులకు కొరియన్ సంస్థల ఆసక్తి**

**తెలంగాణలో 19 కంపెనీలు 31,532 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందం**

- అమెరికాలో ముగిసిన రేవంత్ పర్యటన
- కొరియాలో సీఎం రేవంత్ బృందం పర్యటన షురూ
- ఆటోమోటివ్ దిగ్గజం హ్యుందాయ్ సంస్థతో చర్చలు
- మెగా కారు టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు సంసిద్ధత
- 25 అగ్రశ్రేణి టెక్స్‌టైల్ కంపెనీల అధినేతలతో చర్చలు
- ప్రపంచ స్థాయి సదుపాయాలు ఆటంకాలు లేని అనుమతులు
- ప్రత్యక్షంగా, పరోక్షంగానూ భారీగా ఉపాధి అవకాశాలు



సియోల్ ఆగస్ట్ 12(నిఘా న్యూస్) దక్షిణ కొరియాకు చెందిన ప్రఖ్యాత ఆటోమోటివ్ దిగ్గజం హ్యుందాయ్ మెగా కారు టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. మోటార్ కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. మెగా కారు టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు ఆ సంస్థ సంసిద్ధత వ్యక్తం చేసింది. దీంట్లో ఆటోమేటివ్ టెస్ట్ ట్రాక్ సదుపాయంతో పాటు ఎలక్ట్రికల్ వాహనాలు సహా అత్యాధునిక టెస్ట్ కార్ల తయారీ సదుపాయం ఉండేలా ప్రణాళికలు రచిస్తోంది. హైదరాబాద్‌లో ఉన్న ఇంజినీరింగ్ కేంద్రాన్ని విస్తరించాలని హ్యుందాయ్ తెలిపింది. భారతీయ వినియోగదారుల కోసం బెంచ్‌మార్క్ ఉత్పత్తులు, సాంకేతికత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని హ్యుందాయ్ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డి బృందానికి తెలిపారు. హ్యుందాయ్ మోటార్ కంపెనీ తన అనుబంధ సంస్థ హెచ్ఎంఐఈ ద్వారా తెలంగాణలో కార్ టెస్టింగ్ సదుపాయం నెలకొల్పేందుకు పెట్టుబడులు పెట్టేందుకు ప్రణాళిక చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పారిశ్రామిక స్నేహపూర్వక విధానాలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఆటంకాలు లేని అనుమతుల వ్యవస్థతో తెలంగాణలో -వివరాలు2లో

## పబ్లిసిటీ స్టంట్స్ మాని... పరిపాలనపై దృష్టి పెట్టండి

**పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్యం**

**ఆసుపత్రుల్లో మందులు దొరకని పరిస్థితి**

**సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు**



హైదరాబాద్ ఆగస్ట్ 12(నిఘా న్యూస్) తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పబ్లిసిటీ స్టంట్స్ మాని.. ఇప్పటికైనా పరిపాలనపై దృష్టి పెట్టాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. ఇవాళ రాష్ట్రంలో పరిపాలన ఆగమాగమై పోయిందని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు విరీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా విషజ్వరాలు ప్రబలుతున్నాయి. ఆ జ్వరాలతో ప్రజలు ప్రాణాలు విడుస్తున్నారు. హాస్పిటల్స్‌లో బెడ్లు దొరకని పరిస్థితి ఏర్పడిరది. బెడ్లు దొరక్క చిన్న పిల్లలు కూడా చనిపోతున్నారు. ప్రజ్వల్ అనే 8 నెలల బాలుడు విషజ్వరంతో చనిపోయాడు. ఆసిఫాబాద్ జిల్లా గండిపేట గ్రామంలో కాశీనాథ్(32), పూజ(12) అనే ఇద్దరు వ్యక్తులు విషజ్వరాలతో చనిపోయారు. రాష్ట్రంలో దాదాపు 3 వేల డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయి. వేలాది మంది చికెన్‌గున్యా, వైరల్ ఫీవర్స్, విషజ్వరాలతో బాధపడుతున్నారు. హాస్పిటల్స్‌లో మెడిసిన్స్ లేవు. పసికందులను -వివరాలు2లో

## ప్రజలు నవ్వుకుంటున్నారు

**ఏడు నెలల్లోనే ప్రాజెక్ట్ పూర్తి చేసినట్లు బిల్డప్**

**కేసీఆర్ సంకల్పంతోనే సీతారామ పూర్తి**

**మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు**

2



## మెజారిటీ బలం మాకే ఉంది

**కనీస మద్దతు లేకున్నా టీడీపీ అభ్యర్థిని నిలబెట్టడం ఓ దుశ్చర్య**

**విశాఖ ఎమ్మెల్సీగా నామినేషన్ వేసిన బొత్స**

విశాఖపట్టణం ఆగస్ట్ 12(నిఘా న్యూస్) విశాఖ వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు. వైజాగ్ కలెక్టరేట్‌లో సోమవారం తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ విరీడియాతో మాట్లాడుతూ వైసీపీ గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచేందుకు వైసీపీకి పూర్తి బలం ఉందని బొత్స సత్యనారాయణ తెలిపారు. 838 ఓట్లలో 500 పైచిలుకు తమకు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ పోటీ పడుతుందని తాను అనుకోవడం లేదని పేర్కొన్నారు. వైసీపీకి పూర్తి బలం ఉన్నప్పుడు కూటమి అభ్యర్థిని ఎందుకు బరిలో నిలుపుతోందని అన్నారు. వైసీపీకి బలం ఉన్నప్పుడు అన్వైతికంగా ఎందుకు నిలబెడుతున్నారని మండిపడ్డారు. రాజకీయాలంటే వ్యాపారం కాదని బొత్స సత్యనారాయణ -వివరాలు2లో

## ఆసుపత్రులను భ్రష్టు పట్టించిన జగన్

**నిర్లక్ష్యానికి గురైన వైద్య రంగం**

**ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం చంద్రబాబు**



అమరావతి ఆగస్ట్ 12(నిఘా న్యూస్) గత వైసీపీ పాలనలో ప్రభుత్వాసుపత్రులు భ్రష్టు పట్టాయని సీఎం చంద్రబాబు నాయుడు విమర్శించారు. జగన్ హయాంలో వైద్య రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని అన్నారు. సోమవారం ఆయన అమరావతిలోని తన క్యాంప్ ఆఫీసులో వైద్యారోగ్య శాఖపై సవిరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను దేశంలోనే అత్యద్భుతంగా తీర్చిదిద్దుతామన్నారు. వైద్యారోగ్య శాఖలో ఉత్తమ విధానాలను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. వైసీపీ హయాంలో ఆసుపత్రులను భ్రష్టుపట్టించడంతో ప్రజల్లో ప్రభుత్వాసు పత్రులపై -వివరాలు2లో

## హిండెన్ బర్గ్ నివేదికపై జేపీసీ విచారణ

**విపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్**



న్యూఢిల్లీ ఆగస్ట్ 12(నిఘా న్యూస్) సెబీ చీఫ్ మాధబి పురి బచ్, ఆమె భర్త వాటాలు కొనుగోలు చేశారంటూ హిండెన్ బర్గ్ విడుదల చేసిన నివేదికపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)తో దర్యాప్తు చేపట్టాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. చిన్న -వివరాలు2లో



2

## 16న నగరానికి ఉపరాష్ట్రపతి రాక

**ఏర్పాట్లపై అధికారులతో సీఎస్ సమీక్ష**



## ఉరితీస్తారా.. తీసుకోండి!

**వారం రోజుల్లోగా నివేదిక లేనిపక్షంలో సీబీఐకి అప్పగింత: మమత**

**కోల్‌కతా హత్యాచార ఘటనపై దేశవ్యాప్త ఆందోళన**

**నిందితుడిలో ఏ కోశాన కానరాని పశ్చాత్తాపం**

**ఉరితీసుకున్నా ఫర్వాలేదంటూ తలబిరుసు సమాధానం**

కోల్‌కతా ఆగస్ట్ 12(నిఘా న్యూస్) కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా కుదిపేస్తోంది. నిందితుడిని కఠినంగా శిక్షించాలంటూ నిరసనలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఈ కేసులో సంచలన విషయాలను పోలీసులు వెల్లడిరచారు. ఈ కేసులో నిందితుడి గురించి పోలీసులు వివరాలు తెలిపారు. కోల్‌కతాలోని ఆర్జీకార్ మెడికల్ కళాశాలలో నిందితుడు వైద్యురాలిపై అత్యాచారానికి పాల్పడి, హత్య చేసిన అనంతరం తాను ఉండే ప్రాంతానికి తిరిగొచ్చి -వివరాలు2లో



## పర్యాటక కేంద్రాలకు ప్రాధాన్యత

మొదటి పేజీ తరువాయి

ఉన్నాయన్నారు. బౌద్ధ స్థూపాన్ని ఇండియాలనే ది బెస్ట్ గా తీర్చిదిద్దుతామని తెలిపారు. అభివృద్ధి కి కావలసిన నిధులు మంజూరు చేస్తామని అన్నారు. ఇందుకోసం డీపీఆర్ సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. నేలకొండ పల్లికి మరో ప్రత్యేకత ఉందని, భక్తరామదాసు జన్మస్థలమని దానిని మరింత అభివృద్ధి చేస్తామని, కాంగ్రెస్ హయాంలో నిర్మించిన పాలేరు రిజర్వాయర్ కూడా ప్రత్యేకత అని ఈ మూడింటిని అభివృద్ధి చేయడం ద్వారా పర్యాటకులను విశేషంగా ఆకర్షించ వచ్చున్నారు. తమ ప్రభుత్వం పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. ఇప్పటికే అంతర్జాతీయ స్థాయి పర్యటకులను నేలకొండపల్లి ఆకర్షిస్తోందని, ఇంకా ఎక్కువ మంది ఈ కేంద్రాలను సందర్శించేలా వసతులు మెరుగుపరచాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

### పబ్లిసిటీ స్టంట్స్ మాని... పరిపాలనపై

## దృష్టి పెట్టండి

మొదటి పేజీ తరువాయి

కుక్కలు పీక్కుతింటున్నాయి. ప్రజలు చాలా ఇబ్బంది పడుతూ విలవిలలాడిపోతున్నారు అని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. పల్లెల్లో పారిశుద్ధ్యం పడకేసింది. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు విషాహారం తిని తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. గురుకులాలకు సంబంధించిన వార్త లేకుండా పేపర్లు రావడం లేదు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ గురుకులాల్లో సమస్యలు నిత్యకృత్యమయ్యాయి. మా హయాంలో ఏడాదికి ఒకసారి ఏద్కెనా జరిగితే ఈ కాంగ్రెసోళ్లు రాద్ధాంతం చేసేవారు. గురుకుల పిల్లలు అనారోగ్యానికి తీవ్ర అస్వస్థ తకు గురవుతూ హాస్పిటల్‌లో చేరుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. కారం మెతుకుల ఆహారాన్ని పిల్లలు తింటున్నారు. మొత్తానికి తెలంగాణలో పాలన పడకేసింది. మార్కులు, స్కోరింగ్‌లు, బ్రేకిం గ్‌లు, గోబెల్స్ ప్రచారాలు, దుష్ప్రచారాల విరీద దృష్టి పెట్టారు. పబ్లిసిటీ స్టంట్స్ మానండి పరిపాలన విరీద దృష్టి పెంట్టండి అని కోరుతున్నాను. పరిపాలన విరీద దృష్టి పెడితే విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారు. రాష్ట్రంలో విషజ్వరాలు నమోదు కావని హరీశ్‌రావు తెలిపారు.

## ప్రజలు నవ్వుకుంటున్నారు

హైదరాబాద్ ఆగస్ట్ 12(నిఘా న్యూస్) సీతారామ ఎత్తిపోతల పథకం కేసీఆర్‌కు ఇష్టమైన ప్రాజెక్టు అని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విరీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం జిల్లాకు కరవు బాధలు తీర్చాలని సీతారామ ప్రాజెక్టు కోసం సంకల్పం చేసింది కేసీఆర్ అని అన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా దాన్ని నిర్మించాలను కున్నారని చెప్పారు. ‘8 నెలల్లో సీతారామ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందా కాంగ్రెస్ నేతలు పరాన్న జీవులుగా ప్రవర్తిస్తున్నారు. వారి ప్రవర్తనతో ప్రజలు నవ్వుకుంటున్నారు. ఖమ్మం జిల్లాలో మంత్రులు పోటీపడి పర్యటనలు చేస్తున్నారు. మేము ఇచ్చిన ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని చెప్పుకొంటు న్నారు. మేము చేసిన ప్రతి మంచి పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని చెప్పుకొంటున్నారు. కేసీఆర్ కాకుండా సీతారామ ప్రాజెక్టును వేరేవారు రూపకల్పన చేసి ఉంటే అంత బాగా ఉండేదా, కాంగ్రెస్ పాలనలో ఖమ్మం జిల్లాకు చుక్క నీరు కూడా ఇవ్వలేదు. కానీ, కేసీఆర్ ఈ జిల్లాలో రెండు పంటలు పండే విధంగా ప్రాజెక్టు రూపకల్పన చేశారు. వందేళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఆలోచన చేశారు. 8 ప్యాకేజీల్లో 5 భారాస ప్రభుత్వం చేసిందే. మరో 3 ప్యాకేజీల్లో 80 శాతం పనులు మేమే పూర్తి చేశాం‘ అని హరీశ్‌రావు తెలిపారు.

## మెజారిటీ బలం మాకే ఉంది

మొదటి పేజీ తరువాయి

అన్నారు. మెజార్టీ ఉంది కాబట్టే తాము పోటీ చేస్తున్నామని ఆయన తెలిపారు. తమకు వివాదం అవసరం లేదని చెప్పారు. రాజకీయాల్లో విలువలు అవసరమని హితవుపలికారు. సంఖ్య దగ్గరగా ఉంటే తప్పు లేదు కానీ మెజార్టీ మొత్తం తమకే ఉన్నప్పుడు టీడీపీ అభ్యర్థిని నిలబడెతుందని అనుకోవడం లేదన్నారు. ఒకవేళ టీడీపీ పోటీ పెడితే అది దుశ్చర్యే అవుతుందని మండిపడ్డారు.

### హిండెన్ బర్గ్ నివేదికపై

## జేపీసీ విచారణ

మొదటి పేజీ తరువాయి

రిటైల్ వ్యాపారుల సంపదకు భద్రత కల్పించే బాధ్యతను అప్ప గించిన సెక్యూరిటీస్ రెగ్యులేటర్ అయిన సెబీ సమగ్రత ఆ సంస్థ ఛైర్‌పర్సన్‌పై వచ్చిన ఆరోపణలతో తీవ్రంగా రాజీపడిరదని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. ఆమె వాటాలు కొనుగోలు చేసినట్లు వెల్లడ్కెందని, కానీ ఇప్పటికీ ఆమె రాజీనామా చేయక పోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని వీడియో ప్రకటనలో పేర్కొన్నారు. కొత్త ఆరోపణలు వెలుగుచూడటంతో ఈ అంశాన్ని సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరిస్తోందా, అని ప్రశ్నించారు. అదానీ గ్రూప్‌పై హిండెన్ బర్గ్ నివేదికతో లక్షలాది మంది భారతీయుల పొదుపులు ప్రమాదంలో ఉన్నాయని ఈ అంశంపై విచారణ చేపట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. ఒకవేళ ఆరోపణలు వాస్తవమై, వ్యాపారులు కష్టపడి దాచుకున్న సంపద పోగొట్టుకుంటే ప్రధాన మంత్రా లేదా సెబీ చీఫ్ లేదా, అదానీ ఎవరు బాధ్యత వహిస్తారు. అని ప్రశ్నించారు. ఈ అంశంలో జెపిసి విచారణకు ప్రధాని ఎందుకు వెనకడుగు వేస్తున్నారో స్పష్టమౌతోందని అన్నారు. స్టాక్ మార్కెట్‌లో చిన్న, మధ్యతరగతి పెట్టుబడిదారు లకు భద్రత కల్పించాలంటే జెపిసి విచారణ తప్పనిసరి అని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. భారత రాజ్యాంగ విలువలను పక్కన పెట్టి తన మిత్రులను కాపాడుకునేందుకు ప్రధాని యత్నిస్తుంటారని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. తమ మిత్రుల్కెన కార్పోరేట్ల అవినీతి విధానాలను రక్షించేందుకు, కేవలం కార్పోరేట్ ప్రయోజనాలను కాపాడేందుకు మాత్రమే బిజెపి పనిచేస్తోందని సిపిఐ(ఎం) ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా పేర్కొన్నారు. జెపిసి విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. జెపిసి విచారణ చేపట్టాల్సిందేనని సమాజ్ వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ డిమాండ్ చేశారు.

# పెట్టుబడుల వేటలో రేవంత్ విజయం

మొదటి పేజీ తరువాయి

వ్యాపారం చేసేందుకు హెచ్ఎంఐఈ వంటి అత్యుత్తమ కంపెనీలు ముందుకు వస్తున్నాయన్నారు. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగానూ భారీగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దోహదపడుతుందని తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా అమెరికాలో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి బృందం ప్రస్తుతం కొరియాకు చేరుకొని అక్కడ పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇకపోతే వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టేందుకు కొరియన్ సంస్థలు ఆసక్తి కనబరుస్తున్నాయి. కొరియా పర్యటనలో భాగంగా బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టాలని కోరారు. టెక్స్‌టైల్ రంగం విస్తృతికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కార్యాచరణ స్థానిక కంపెనీలతో పాటు ప్రపంచస్థాయి కంపెనీలకు అనుకూలంగా ఉందని సీఎం తెలిపారు. యంగాన్ కార్పొరేషన్, కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీస్ సహా 25 అగ్రశ్రేణి టెక్స్‌టైల్ కంపెనీల అధినేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం రేవంత్‌రెడ్డి వారికి వివరించారు. సీఎం పిలుపునకు కొరియా టెక్స్‌టైల్ ఫెడరేషన్ సానుకూలంగా స్పందించింది. అంతకముందు కొరియాలోని అతిపెద్ద పారిశ్రామిక వ్యవస్థల్లో ఒకట్కెన ఎల్.ఎస్.గ్రూపు ఛైర్మన్‌తో సీఎం రేవంత్ సమావేశమయ్యారు. ప్రఖ్యాత ఎల్‌జీ గ్రూపు వ్యవస్థాపకుల్కెన ఎల్.ఎస్. గ్రూపు కుటుంబాన్ని కలవడంతోనే కొరియా పర్యటన ప్రారంభం కావడంపై సీఎం హర్షం తెలిపారు. ఎలక్ట్రిక్ కేబుల్స్, బ్యాటరీల తయారీ, గ్యాస్, ఎనర్జీ తదితర రంగాల్లో పెట్టుబడుల విస్తరణకు ఎల్‌ఎస్ గ్రూపు ఆసక్తి కనబరుస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన ముగించుకున్నారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు దక్షిణ కొరియాలోని సియోల్ చేరుకున్న ఆయన వివిధ సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఇందులో భాగంగా ఆయన ఎల్‌ఎస్ (ఎల్‌జీ) గ్రూప్ ఛైర్మన్‌తో భేటీ అయ్యారు.



రాష్ట్రంలో విద్యుత్ కేబుల్, గ్యాస్, ఇంధన, బ్యాటరీల ఉత్పత్తిలో పెట్టుబడులపై చర్చించారు. త్వరలో తెలంగాణలో పర్యటించేందుకు ఎల్‌ఎస్ గ్రూప్ బృందం అంగీకరించింది. మరోవైపు కొరియా టెక్స్‌టైల్ పరిశ్రమ సమాఖ్యతో సీఎం రేవంత్‌రెడ్డి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కుకు కొరియా పెట్టుబడులు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఎనిమిది రోజుల పాటు అమెరికాలో సీఎం జరిపిన పర్యటన విజయవంతమైందని తెలంగాణ ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. సీఎం నిర్వహించిన సవిరీక్ష సమావేశాల ఫలితంగా.. 19 కంపెనీల ప్రతినిధులు తెలంగాణలో రూ.31,532 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చినట్లు పేర్కొంది. రాష్ట్ర ప్రతినిధి బృందం అమెరికాలో దాదాపు 50కి పైగా వాణిజ్య సంస్థలతో సమావేశమైందని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫార్మా, ల్కెఫ్ సైన్సెస్, విద్యుత్ వాహనాలు, డేటా సెంటర్లు, ఐటీ, ఎలక్ట్రానిక్ రంగాల్లో పెట్టుబడులు పెట్టే దిశగా పలు సంస్థలు సంసిద్ధత వ్యక్తం చేశాయని తెలిపింది.

# ఆసుపత్రులను భ్రష్టు పట్టించిన జగన్

మొదటి పేజీ తరువాయి

నమ్మకం సన్నగిల్లిందని బాబు పేర్కొన్నారు. ’దేశంలోనే బెస్ట్ హాస్పిట ల్స్‌గా సర్కారు దవాఖానాలను తీర్చిదిద్దండి. వైద్యారోగ్య శాఖలో ఉత్తమ విధానాలు అమలు చేయండి. టెలి మెడిసిన్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించండి. గత ప్రభుత్వం ప్రభుత్వాసుపత్రులను పట్టించుకోలేదు. దీంతో ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లింది. ప్రజలందరికీ మళ్లీ ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగించాలి. కిడ్నీ బాధితుల వివరాలు మండలాల వారీగా సేకరించాలి. అన్ని ఆసుపత్రులలో పరిశుభ్రత తప్పని సరి. రోగులకు శుభ్రమైన బెడ్ షీట్లు అందించాలి. మారుమూల ప్రాంతాలకు సైతం మెరుగైన వైద్య సదుపాయం అందాలి. ఫీడర్ అంబులెన్స్‌ల ద్వారా రోగు లను తరలించాలి. సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. డెంగీ, మలేరియా తదితర వ్యాధులకు అరికట్టే మందులను అందుబాటులో ఉంచుకోవాలి. క్యాన్సర్ పై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రభుత్వా సుపత్రులను ఆదర్శనీయంగా తీర్చిదిద్దాలని బాబు పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రులను దేశంలోనే బెస్ట్ హాస్పిటల్స్‌గా తీర్చిదిద్దాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అధికారుల్ని ఆదేశించారు. ఈ సందర్భంగా పలు కీలక సూచనలు చేశారు. ‘వైద్యారోగ్యశాఖలో ఉత్తమ విధానాలు అమలు చేయండి. టెలీ మెడిసిన్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించండి. గత ప్రభుత్వం ప్రభుత్వాసుపత్రులను భ్రష్టు పట్టించింది. ప్రభుత్వా సుపత్రుల్లో పరిశుభ్రత తప్పనిసరి. రోగులకు శుభ్రమైన బెడ్‌షీట్లు అందిం చాలి. రాష్ట్రంలో ఎక్కడా డోలీ మోతలు కనిపించొద్దు. ఫీడర్ అంబులెన్స్‌ల ద్వారా రోగులను తరలించాలి. క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన కార్యక్ర మాలు నిర్వహించాలని సూచించారు. నకిలీ సదరం ధ్రువపత్రాలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. నకిలీ సదరం సర్టిఫికెట్లు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ’అంగవైకల్యం ఉన్నవారికి వివిధ రూపాల్లో పింఛన్లు ఇస్తున్నాం. నకిలీ సదరం ధ్రువపత్రాల జారీపై చర్యలు తీసుకోండి. అలాంటి ధ్రువపత్రాలపై పూర్తి సమాచారం సేకరించండి. పంచాయతీ రాజ్ శాఖ సమన్వయంతో నకిలీ పత్రాలు కట్టడి చేయాలి. ప్రతి నియోజకవర్గంలో పీపీపీ విధానంలో ఆస్పత్రి ఏర్పాటు చేస్తాం. ఈ ఆస్పత్రికి ప్రభుత్వమే స్థలం ఇస్తుంది. ప్రభుత్వ, పీపీపీ ఆస్పత్రులను ఒకే గొడుగు కిందకు తెస్తాం. ప్రభుత్వం తరఫున యాప్ రూపొందించాలి. హెల్త్ కార్డుతో ప్రైవేటు ఆస్పత్రిలో చేరిన వ్యక్తి వివరాలు నమోదు చేయాలి. రోగికి అందించే వైద్య సేవలు, మందుల వివరాలు నమోదు కావాలి. కిడ్నీ బాధితుల వివరాలు మండలాల వారీగా సేకరించాలని సీఎం ఆదేశించారు.

# ఉరితీస్తారా.. తీసుకోండి!

మొదటి పేజీ తరువాయి

హాయిగా నిద్రపోయినట్లు పోలీసులు తెలిపారు. ఆ తర్వాత ఉదయం సాక్ష్యాలను చెరిపివేయడానికి తన దుస్తులపై ఉన్న రక్తపు మరకలను తుడిచి పెట్టేందుకు ఉతుక్కున్నాడని చెప్పారు. అయితే అతడి బూట్లపై ఉన్న రక్తపు మరకల ఆధారంగా నిందితుడిని గుర్తించినట్లు తెలిపారు. పౌర వాలంటీర్ అయిన నిందితుడికి ఈ ఆస్పత్రితో ఎలాంటి సంబంధం లేదని.. అప్పుడప్పుడు ఇక్కడికి వస్తాడని విచారణలో తేలినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన అనంతరం సిటీ పోలీసు కమిషనర్ వినీత్ గోయల్ మెడికల్ కళాశాలను రెండో రోజు పరిశీలించారు. నిరసనకు దిగిన వైద్యులతో సమావేశమయ్యారు. విచారణ పారదర్శకంగా జరుగుతోందని ఈ కేసులో ఎలాంటి వదంతులను వ్యాపింపజేయవద్దని కోరారు. ఈ కేసులో ఇంకెవరి ప్రమేయమైనా ఉందా, అన్న ప్రశ్నకు స్పందిస్తూ ఇప్పటి వరకూ అలాంటి ఆధారాలు లభించలేదని బాధితురాలి తుది పోస్టుమార్టమ్ నివేదిక కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు. తమ దర్యాప్తులో లభించిన ఆధారాలతో నివేదికను పోల్చి చూడాల్సి ఉంటుందని వెల్లడిరచారు. ప్రాథమిక పోస్ట్‌మార్టమ్ నివేదిక ప్రకారం బాధితురాలి కళ్లు, నోరు, అంతర్గత అవయవాల నుంచి రక్తస్రావం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఇతర భాగాల్లో కూడా గాయాలు ఉన్నట్లు తేలింది. అయితే వైద్యురాలిని మొదట హత్య చేసి ఆ తర్వాత నిందితుడు అత్యాచారానికి పాల్పడి ఉంటాడని మరో పోలీసు అధికారి వెల్లడిరచారు. గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకూ పనిచేసిన సిబ్బందిని విచారించినట్లు సీసీ టీవీ దృశ్యాలను పరిశీలించినట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేపట్టినట్లు వివరించారు. నిరసనకు దిగిన జూనియర్ డాక్టర్లతో చర్చలు చేపట్టామని, వారి డిమాండ్ మేరకు ఓ పోలిస్ అధికారిపై చర్యలు తీసుకున్నట్లు పోలీసు కమిషనర్ వెల్లడిరచారు. ఈ కేసు విషయంలో పోలీసులు ఎలాంటి విషయాలను దాచడం లేదని తెలిపారు. మరోవైపు జూనియర్ వైద్యులు తమ డిమాండ్లు పూర్తిగా నెరవేరే వరకూ నిరసనను కొనసాగిస్తామని తేల్చిచెప్పారు. నిందితుడు సంజయ్ రాయ్ దర్యాప్తు సమయంలో ఎటువంటి పశ్చాత్తాపం వ్యక్తం చేయక పోగా తనను ఉరి తీయాలనుకుంటే తీసుకోవాలంటూ ఎదురుచెప్పినట్లు పోలీసులు చెబుతున్నారు. అతడి ఫోన్ నిండా అశ్లీల వీడియోలు ఉన్నట్లు తెలుస్తోంది. అతడికి ఇప్పటికే నాలుగు పెళ్లిళ్లు జరిగినట్లు సమాచారం. ఈ ఘటన చోటుచేసుకునే ముందు మృతురాలి గురించి పలు విషయాలను తోటి సిబ్బంది తెలిపారు. గురువారం రాత్రి విధుల్లోకి వచ్చిన ఆమె ఒలింపిక్స్ పోటీలను వీక్షించినట్లు చెప్పారు. ఈ ఘటన చోటుచేసుకోవడానికి కొన్ని గంటల ముందు నీరజ్ చోప్రా జావెలిన్ త్రో ÷న్కెల్‌ను ఆమె వీక్షించినట్లు తెలిపారు. తన తోటి సిబ్బందితో కలిసి డిన్నర్ చేసి, ఆ తర్వాత తల్లికి ఫోన్ చేసి మాట్లాడినట్లు వివరించారు. ఆ తర్వాత ఆమె సెమినార్ హాల్‌లో చదువుకునేందుకు వెళ్లిపోయిందని పేర్కొన్నారు. మరోవైపు ఈ కేసు రాజకీయ రంగు పులుము కోవడంతో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఆదివారం లోగా కోల్‌కతా పోలీసులు కేసును పరిష్కరించలేకపోతే దీన్ని సీబీఐకి అప్పగిస్తామన్నారు. ఈ ఘటనపై ప్రతిపక్ష భాజపా నుంచి తీవ్ర విమర్శలు ఎదురవుతున్న వేళ దీదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

### జగన్ ఒక్కడికి ...

## 900 మందితో భద్రత కావాలంట

మొదటి పేజీ తరువాయి

ఎద్దేవా చేశారు. రాజమహేంద్రవరం జ్కెలును పరిశీలించిన అనంతరం విరీడియాతో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో 20 వేల మంది పోలీసుల కొరత ఉంటే ఆయనకు 900 మంది సెక్యూరిటీ కావాలా మా అధినేత చంద్రబాబు ఎలాంటి తప్పు చేయక పోయినా 53 రోజులు జ్కెలులో పెట్టారు. నేడు పరిస్థితులు తారుమారయ్యాయి. స్నేహ బ్లాక్ వద్దకు వెళ్లాక భావోద్వేగానికి గురయ్యాను. జ్కెలులో ఖ్కెదీల సౌకర్యాలు పరిశీలించాను‘ అని అనిత తెలిపారు. జగన్ భద్రతను ఎవరూ తొలగించలేదని అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. సెక్యూరిటీ లేకపోతే ప్రజలు తిరగబడతారని భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. రూల్స్ ప్రకారం మాజీ ముఖ్యమంత్రికి ఇవ్వాల్సిన భద్రత కల్పించామని చెప్పారు. రాజమండ్రి సెంట్రల్ జ్కెలును హోంమంత్రి వంగలపూడి అనిత సోమవారం పరిశీలించారు. జ్కెలు ఆధ్వర్యంలో పెట్రోలు బంక్‌ను ప్రారంభించిన అనంతరం సెంట్రల్ జ్కెలులో ఖ్కెదీలకు కల్పిస్తున్న సౌకర్యాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్నేహ బ్లాక్ వద్దకు వెళ్లాక హోం మంత్రి భావోద్వేగానికి గురయ్యారు. అప్పటి వైసీపీ ప్రభుత్వం చంద్రబాబును జ్కెలుకు పంపించడాన్ని ఆమె గుర్తుకు తెచ్చుకున్నారు. తమ నాయకుడిని 53 రోజులు అన్యాయంగా జ్కెల్లో ఉంచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రోజులు గుర్తుకువచ్చి బాధగా అనిపిస్తుందని అన్నారు. వైసీపీ పాలనలో అక్రమ కేసులకు చంద్రబాబు కూడా బాధితుడిగా మారారని పేర్కొన్నారు. అక్రమ పాలనలో రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలు పాతాళానికి పడిపోయాయని తెలిపారు. వాళ్ల పాపాలు పండాయని, అందుకే జన నాయకుడిని బాధపెట్టిన వైసీపీని పాతాళానికి తొక్కేలా ప్రజలు బలమైన తీర్పు ఇచ్చారని వ్యాఖ్యానించారు. రానున్న రోజుల్లో సెంట్రల్ జ్కెలులో సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామని వంగలపూడి అనిత తెలిపారు. జ్కెలు సిబ్బందికి ఆరోగ్య భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. పోలీసు సిబ్బంది తరహాలో తమకు కూడా ఈఎల్స్ కావాలని జ్కెలు సిబ్బంది అడిగారని ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. సెంట్రల్ జ్కెలులో డీఅడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను కూడా ప్రభుత్వానికి విన్నవిస్తానని అన్నారు. అలాగే ఖ్కెదీలకు క్షమాభిక్షను



కూడా తిరిగి తీసుకొస్తామని చెప్పారు. వైసీపీ పాలనలో సీఎం చంద్రబాబుని ఎన్ని అవమానాలకు గురి చేశారో గుర్తుకు వస్తే మనసుకు బాధ కలుగుతుందని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. జ్కెలు పరిసరాలను గమనించారు. ఈ సందర్భంగా అప్పటి వైసీపీ ప్రభుత్వం సీఎం చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి రాజమండ్రి సెంట్రల్ జ్కెలుకి పంపించడాన్ని అనిత గుర్తు చేసుకున్నారు. లోపల కలియదిరిగిన ఆమె స్నేహ బ్లాక్ చూడగానే భావోద్వేగానికి గురయ్యారు. మాజీ సీఎం జగన్ సర్కార్ చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి 52 రోజులు అకారణంగా జ్కెల్లో పెట్టి వేధించింది. ఆయన్ని రాజమండ్రి సెంట్రల్ జ్కెల్లోని స్నేహ బ్లాక్‌లో ఉంచారు. స్నేహ బ్లాక్‌లో వసతులను చూసి అనిత చలించిపోయారు. వైసీపీ కక్ష సాధింపు రోజులు గుర్తుకువచ్చి బాధపడ్డారు. రానున్న రోజుల్లో సెంట్రల్ జ్కెల్లో సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతాం’ అని వంగలపూడి అనిత పేర్కొన్నారు.

## వయనాడ్‌లో ముక్కలు ముక్కలుగా మృతదేహాలు

మొదటి పేజీ తరువాయి

200లకు పైగా మృతదేహాలను గుర్తించగా అనేక మంది జాడ ఇంకా లభించలేదు. దీంతో రెండు వారాలుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతూనే ఉంది. సుమారు 130 మంది ఆచూకీ ఇంకా లభించలేదని అధికారులు పేర్కొన్నారు. వీరి కోసం చలియార్ నది, పరిసర అటవీ ప్రాంతాల్లో ముమ్మర గాలింపు చేపట్టినట్లు వెల్లడిరచారు. వయనాడ్‌లో జుల్కె 30న కొండచరియలు విరిగిపడిన ఘటనలో 229 మంది చనిపోయినట్లు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. వీరిలో 51 మందిని ఇంకా గుర్తించాల్సి ఉందని తెలిపింది. వీరికి సంబంధించిన డీఎన్‌ఏ నివేదిక ఆగస్టు 13లోగా వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. మరోవైపు దాదాపు 130 మంది ఆచూకీ ఇంకా లభించలేదని ప్రభుత్వం వెల్లడిరచింది. వీరికోసం గడిచిన రెండు వారాలుగా ముమ్మర గాలింపు కొనసాగుతోంది. ఎన్డీఆర్‌ఎఫ్, పోలీస్, అగ్నిమాపక, అటవీశాఖలకు చెందిన 190 మంది సభ్యుల బృందం వరదలు చోటుచేసుకున్న ప్రాంతాన్ని జల్లెడపడుతున్నాయి. ఇందులో భాగంగా చలియార్ నది, దాని పరివాహక ప్రాంతాలు, సవిరీప అడవులపై దృష్టిసారించినట్లు ఏడీజీపీ ఎం ఆర్ అజిత్ కుమార్ పేర్కొన్నారు. అన్ని ప్రాంతాలను ఇప్పటికే ఒకసారి గాలించామని, తాజాగా నది, దాని తీర ప్రాంతాలపై దృష్టి పెడుతున్నట్లు చెప్పారు. ఎగువ ప్రాంతం మొత్తం పూర్తికాగా, ప్రస్తుతం దిగువన తమ సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. అయితే, నీటి స్థాయిలు తగ్గడంతో మృతదేహాలు బయటకు వస్తున్నాయని చెప్పారు. భారీ వర్షం కారణంగా సెర్చ్ ఆపరేషన్‌కు అంతరాయం కలుగుతోం దన్నాయి. అయితే, సోమవారం చేపట్టిన గాలింపులో పలు శరీర భాగాలు లభ్యమైనట్లు స్థానిక మీడియా వెల్లడించింది.

### రాహుల్

## ప్రమాదకర వ్యక్తి

### సినీ నటి, భాజపా ఎంపీ కంగనా రనౌత్

న్యూఢిల్లీ ఆగస్ట్ 12 (నిఘా న్యూస్) ‘రాహుల్ గాంధీ చాలా ప్రమాదకరమైన వ్యక్తి. అంటూ..సినీ నటి, భాజపా ఎంపీ కంగనా రనౌత్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. సెబీ ఛైర్‌పర్సన్ మాధవీ పురి బచ్‌పై హిండెన్‌బర్గ్ ఆరోపణల నేపథ్యంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలను ఆమె ఖండిరచారు. అతడు ప్రధాని కాలేదనే నిరాశలో దేశ ఆర్థిక పరిస్థితిని అస్థిరపరచడానికి ప్రయత్నిస్తున్నారు. హిండెన్‌బర్గ్ నివేదికను ఆధారంగా చేసుకొని, స్టాక్ మార్కెట్ గురించి అసంతృప్తికర వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజలు ఆయనను ఎప్పటికీ గెలిపించరు. రాహుల్ ఎప్పటికీ ప్రతిపక్షంలోనే ఉండిపోతారు‘ అంటూ కంగన ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. రాహుల్ వ్యాఖ్యలపై భాజపా నేత రవిశంకర్ ప్రసాద్ మండిపడ్డారు. భారతీయ స్టాక్ మార్కెట్ క్రాష్ అవ్వాలని, ఎకానవిరీని ధ్వంసం చేయాలని కాంగ్రెస్ కోరుకుంటుందని దుయ్యబట్టారు. కాగా హిండెన్‌బర్గ్ నివేదికపై రాహుల్ గాంధీ స్పందిస్తూ ’సెబీ’ పవిత్రత దెబ్బతిందని విమర్శించారు. ’ఛైర్‌పర్సన్‌పై వచ్చిన ఆరోపణలతో సెబీ పవిత్రత మసక బారింది. దేశవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులు ప్రస్తుతం ప్రభుత్వానికి మూడు ప్రశ్నలు వేస్తున్నారు. సెబీ ఛైర్‌పర్సన్ మాధవీ పురి ఇంకా ఎందుకు రాజీనామా చేయలేదు ఒకవేళ ఇన్వెస్టర్లు తాము కష్టపడి సంపాదించిన డబ్బును కోల్పోతే.. ఎవరు జవాబుదారీగా ఉంటారు. ప్రధాని మోదీనా సెబీ ఛైర్‌పర్సనా లేదా అదానీనా ఈ అంశాన్ని సుప్రీంకోర్టు మరోసారి సుమోటోగా పరిశీలిస్తుందా అని ’ఎక్స్’ వేదికగా ప్రశ్నలు లేవనెత్తారు. దీనివల్ల భారతీయ స్టాక్ మార్కెట్‌లో గణనీయమైన ప్రమాదం పొంచి ఉందనే విషయం ప్రజల దృష్టికి తీసుకురావడం లోక్‌సభా ప్రతిపక్ష నాయకుడిగా తన బాధ్యత అని పేర్కొన్నారు.

### 16న నగరానికి

## ఉపరాష్ట్రపతి రాక

హైదరాబాద్ ఆగస్ట్ 12(నిఘా న్యూస్) ఈ నెల 16వ తేదీన భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ రాష్ట్ర పర్యటనకు వస్తున్నందున తగు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఉపరాష్ట్రపతి పర్యటనకు సంబంధించి అధికారులతో సీఎస్ సమన్వయ సమావేశం నిర్వహించి ఏర్పాట్లను సవిరీక్షించారు. 17వ తేదీన ఉదయం ఢల్లీకి తిరుగు ప్రయాణం వరకు సంబంధిత విభాగాల అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సి.ఎస్ ఆదేశించారు. పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్, బందోబస్త్ చేయాలని పోలీసు శాఖను ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి తగిన ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు. ఈ పర్యటనలో సరిపడా వైద్య సిబ్బందితో వైద్య సౌకర్యాలు కల్పించాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. భారత ఉపరాష్ట్రపతి ప్రయాణించే దారిలో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని సూచించారు. అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని టీఎస్‌ఎస్‌పీడీసీఎల్ యం.డిని ఆదేశించారు. అదే విధంగా అగ్నిమాపక శాఖ విభాగం తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశంలో డీజీపీ జితేందర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, ప్రొటోకాల్ డ్కెరెక్టర్ వెంకట్ రావు, ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఎండీ ముషారఫ్ అలీ సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కవిరీషనర్ హనుమంతరావు, పంచాయత్ రాజ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానను సందర్శించిన ఎమ్మెల్యే



**హైదరాబాద్, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని అయోధ్య నగర్ లోని పల్లె దవాఖాన ని డి ఎం హెచ్ ఓ రఘు నాథ్ స్వామి తో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించారు. దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సిబ్బందికి సూచించారు. ఆసుపత్రిలో సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి తమ సమస్యలను ఆశా వర్కర్లు తెలియజేయడం జరిగింది. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ రాణి, డాక్టర్ రమాదేవి, ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ బి.ఆర్.ఎస్.పార్టీ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, కాప్రా డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, బేతాల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎంఆర్ స్కై సిటీ అధ్యక్షుడిగా సుమన్ రావు

### సన్మానించిన బిజెపి కార్పొరేటర్లు



**రామంతాపూర్, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** రామంతపూర్ పబ్లిక్ స్కూల్ ఎదురుగా ఉన్న ఎస్ ఎం ఆర్ స్కై సిటీ అపార్ట్మెంట్స్ లో జరిగిన అధ్యక్ష పదవి ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా ఎన్.సుమన్ రావు 105 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఎస్ ఎన్ ఆర్ స్కై సిటీ అపార్ట్మెంట్స్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సుమన్ రావును హబ్సిగూడ కార్పొరేటర్ చేతన రామంతపూర్ కార్పొరేటర్ శ్రీవాణి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ సుమన్ రావు చేసిన సేవలే ఆయనను అధ్యక్షుడిగా గెలిపించాయని పేర్కొన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఎన్.సుమన్ రావు మాట్లాడుతూ ఎస్ ఎం ఆర్ స్కై సిటీ అపార్ట్మెంట్ వాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు వెల్లడించారు. తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా గెలిపించిన ఎస్ ఎం ఆర్ స్కై సిటీ అపార్ట్మెంట్ వాసులకు సుమన్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

## బోనాల చెక్కుల పంపిణీ



**ఉప్పల్, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** బోనాలను పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గంలోని న్యూ భరత్ నగర్ కాలనీ భూలక్ష్మి దేవాలయ నిర్వాహకులకు ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి చెక్కును పంపిణీ చేసిన పరమేశ్వర్ రెడ్డి. నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ బోనాలకు డబ్బులు రాని ఆలయాల వివరాలను రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ దృష్టికి తీసుకెళ్లి కావాల్సిన నిధులను మంజూరు చేయించారు. ఉప్పల్ లో సోమవారం పరమేశ్వర్ రెడ్డి ఆలయ నిర్వాహకులకు చెక్కును అంద చేశారు. కార్యక్రమంలో వేముల దుర్గారెడ్డి హరి శంకర్ సల్ల ప్రభాకర్ రెడ్డి వెంకటేష్ బ్రహ్మచారి ప్రేమ్ పాల్గొన్నారు.

## మేడిపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా గెలిపించండి


### అధ్యక్ష అభ్యర్థి బత్తుల వెంకటేష్ గౌడ్



**మేడిపల్లి, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** మేడిపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా పోటీ చేయడానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆశీస్సులతో మీ ముందుకు వస్తున్నానని బత్తుల వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడిపల్లి మండలం లోని యువతకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. యువత సమస్యలను కాంగ్రెస్ పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేలా చూస్తామన్నారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తాను నిరంతరం కృషి చేస్తూ, అందరిని సమన్వయం చేస్తూ యువతకి ఆదర్శప్రాయంగా ఉంటానని వెంకటేష్ గౌడ్ అన్నారు. 35 సంవత్సరాలలోపు యువత ఈనెల 14వ తేది నుండి సెప్టెంబర్ 14వ తేది వరకు ప్రతి ఒక్క యువత ఆన్ లైన్ (ఐ వై సి యూత్ యాప్)ఓటింగ్ ద్వారా ఓటు వేసి తన అభ్యర్థిత్వాన్ని బలపరచి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.యువత తనాకు మద్దతుగా నిలువాలని, మండలంలోని యువతకు సేవచేసే అవకాశం ఇవ్వాలని కోరారు.మండలం లో యువత ఓటింగ్ లో పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అమూల్యమైన సమాచారాన్ని అందించాలని బత్తుల వెంకటేష్ గౌడ్ కోరారు.

# జలమయమైన ఉప్పల్ లోని వెంకటేశ్వర కాలనీ

### సహాయక చర్యలు చేపట్టిన డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు





**ఉప్పల్, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం అవినీతి వేరసి నాలాల పూడికతీత పనులు సక్రమంగా జరగకపోవడం వల్లే సోమవారం రాత్రి కురిసిన వర్షానికి ఉప్పల్ వెంకటేశ్వర టెంపుల్ రోడ్డు వెంకటేశ్వర కాలనీ పూర్తిగా వరద నీటితో జలమయమైంది. ఇళ్లల్లోకి వరద నీరు ప్రవహించింది. కాలనీవాసులు ఆందోళనకు గురై ఇబ్బందులు పడ్డారు. అధికారులకు ట్విట్టర్ ద్వారా కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ జి.ఆంజనేయులు, ఈ నాగేందర్ నాయక్ లు సహాయక బృందాలతో కాలనీకి వెళ్లి వరద నీటిని తొలగించేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. వరద నీటి నాలా పూడికతీత పనులు సక్రమంగా చేయక పోవడం వల్లే వరద నీరు తమ కాలనీలోకి వచ్చిందని కాలనీవాసులు ఆరోపించారు. వర్షం వచ్చిన ప్రతిసారి కాలనీలోకి వరద నీరు కాలనీలోకి వస్తుందని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ప్రతిసారి తాత్కాలిక చర్యలు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. వరద నీరు కాలనీలోకి రాకుండా శాశ్వత పరిష్కారం చేపట్టాలని వెంకటేశ్వర కాలనీ వాసులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# నాల్గవ వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**మేడ్చల్, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో గల 4వ వార్డులో రూపాయలు 18 లక్షలతో నిర్మించనున్న నూతన సి సి రోడ్డు పనులను చైర్ పర్సన్ మర్రి దీపికరెడ్డి, స్థానిక కౌన్సిలర్ తుడుం గణేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సంధర్బంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మార్క్ పాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమం ద్వార రాష్ట్రంలోని పల్లెలను, పట్టణాలను పరిశుభ్రంగా మార్చారని కొనియాడారు. మేడ్చల్ పట్టణంలో నూతన సి సి రోడ్లు, బి టి రోడ్ల నిర్మాణాలతో ప్రజా రవాణా ఇబ్బందులను తొలగించినట్లు తెలిపారు. సకల మౌలిక సదుపాయలు కలిపించి మేడ్చల్ మున్సిపాలిటీని ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్నామని అందుకు సహకరిస్తున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ మేడ్చల్ శాసన సభ నియోజక వర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ కు ఎల్లపుడూ రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లపుడూ అంధుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడం పై ప్రత్యేక ధృష్టి సారించినట్లు తెలిపారు. వార్డులలో ఏమైనా సమస్యలుంటే స్థానిక కౌన్సిలర్, మున్సిపల్ సిబ్బందితో కలిసి త్వరిత గతిన వాటిని పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు స్థానిక ప్రజలు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విపత్తు బాధితులకు అండగా నిలవాలి

### ఖమ్మంలో సిపిఐ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ




**ఖమ్మం, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** ప్రకృతి విపత్తు వల్ల సర్వం కోల్పోయిన వరద బాధితులకు అండగా నిలవాలని ఇందుకు దాతలు ముందుకు రావాలని సిపిఐ ఖమ్మంజిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కోరారు. సోమువారం సిపిఐ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని పలు ప్రాంతాలలో నిరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలోని వయినాడ్లో మునుపెన్నడు కనీవిని ఎరుగని రీతిలో ప్రకృతి విపత్తు సంభవించిందని వందలాది మంది సజీవ సమాధి అయ్యారన్నారు. ఈ విపత్తుకు యావత్ దేశం స్పందించిందని ఎవరికి తోచిన రీతిలో వారు సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ఖమ్మం జిల్లా నుంచి కూడా వాయినాడ్ బాధితులకు ఆర్థిక సాయం అందించాలనే లక్ష్యంతో పార్టీ విరాళాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టిందని దాతలు ముందుకు వచ్చి బాధితులకు ఆర్థిక సాయం అందించాలని పోటు ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేంద ్రెడ్డి, శింగు నర్సింహారావు, పోటు కళావతి, రావిశివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, ఏనుగు గాంధీ,గాదె లక్ష్మి నారాయణ,నూనె శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులు సెక్రటరీలకు మూడు రోజుల శిక్షణ

### పాకాల ఎంపీడీఓ పిఎంఆర్ ప్రభాకర్




**చంద్రగిరి, 12 ఆగస్ట్ (నిఘా న్యూస్):** పాకాల మండలం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పాకాల ఎంపీడీఓ పిఎంఆర్ ప్రభాకర్ సోమవారం సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి, ఎంపీపీలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ పిఎంఆర్ ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిపాలనలో భాగంగా నిర్వర్తించ వలసిన విధులు గురించి తెలియజేశామని అన్నారు. విధులు నిర్వహించడంలో గ్రామపంచాయతీకి చెందిన ప్రజాప్రతి నిధులు, అధికారులు ఎలా పనిచేయాలి అనే అంశాలను తెలియపరిచామని అన్నారు. అలాగే పారిశుద్ధ్యం నిర్వహణపై క్షేత్రస్థాయి పర్యటనలో వివరించామని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజా భాగస్వామ్యం ఎలా ఉండాలి, ఇంకా మెరుగు పరుచుటకు చేపట్టవలసిన చర్యలు గురించి ప్రస్తావించామని తెలిపారు. ఘన వ్యర్థాల నిర్వహణ,వ్యవస్థల పనితీరు,చెత్త సేకరణ విధానంలో పొడి చెత్త,తడి చెత్తలను వేరు చేయుట గురించి తెలిపామని అన్నారు. వీధి దీపాల ఏర్పాటు నిర్వహణ గురించి,సిసి చార్జీల చెల్లింపు విషయంలో అనుసరిస్తున్న ప్రభుత్వ విధానాల గురించి తెలియ పరిచామని అన్నారు. గ్రామ పంచాయతీకి ఎల్ఈడి ప్రాజెక్టు వలన కలిగే ఉపయోగాల గురించి చర్చించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ.ఓ.పి.ఆర్.డి మాలతి, పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

### కల్తీ సారాతో వ్యక్తి మృతి..?

# మృతుని కుటుంబానికి సిపిఐ (ఎంఎల్) సాయం



**కోరుకొండ, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** సీతానగరం మండలంలో సింగవరం గ్రామ బాదంచెట్టు కాలనీకి చెందిన దళిత వాడలో అనారోగ్యం కారణంగా కొండేపూడి ప్రవీణ్ అనే వ్యక్తి కల్తీ నాటు సారా తాగి మరణించడంతో విషయాన్ని తెలుసుకున్న సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు మృతదేహాన్ని సందర్శించి, కుటుంబానికి నగదు సాయం అందించి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పలివెల వీరబాబు మాట్లాడుతూ పేద ప్రజలకు సిపిఐ (ఎంఎల్) పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని అన్నారు. మండలంలో గ్రామ గ్రామాన దళితవాడల్లో ఈజీ మనీకి అలవాటు పడి కొందరు నాయకుల సహకారంతో నాటు సారా అమ్మకాలు ఏరులై పారుతున్నాయని అన్నారు. ఇప్పటికీ ఎంతోమంది పేద మధ్యతరగతి కుటుంబాలే నాటు సారా తాగి మంచాన పడిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. యజమానులు అనారోగ్యం భారిన పడటంతో ఆ కుటుంబాలు రోడ్డున పడిన సందర్భాలు ఎదురవుతున్నాయన్నారు. మండల కేంద్రంలో అయితే అటు బెల్ట్ షాపులు ఇటు నాటుసార విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నాయని తెలిపారు. యువత నాటు సారాకు బానిసలై తమ భవిష్యత్తును నిర్వీర్యం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా మండల పోలీస్ అధికారులు,ఎస్ ఈ బీ అధికారులు జిల్లా అధికారులు తక్షణమే స్పందించి నాటు సారా రవాణా, నాటు సారా అమ్మకపు దారుకులపై,బెల్ట్ షాపులపై ఉక్కు పాదం మోపాలని కోరారు.

## ప్రజావాణిలో 73 ఫిర్యాదులు


### సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశాలు





**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి సందర్భంగా వివిధ విభాగాలకు సంబంధించి 73 ఫిర్యాదులు వచ్చాయి. వివిధ ప్రాంతాల ప్రజలు తమ సమస్యలను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి జె ఎల్ బి హరిప్రియకు అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందించాలన్నారు. వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షునిగా భాస్కర్ యాదవ్



**మేడ్చల్, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా భాస్కర్ యాదవ్ నియమితులయ్యారు. మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు నియామక పత్రాన్ని అందజేశారు. భాస్కర్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, బిఆర్ఎస్ పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించి అధిష్ఠానం భాస్కర్ యాదవ్ కి ఈ పదవి ఇవ్వడం జరిగిందని తెలిపారు. తనపై నమ్మకంతో మేడ్చల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించినందుకు అధిష్టానానికి, మాజీ సిఎం కేసిఆర్ కి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తు న్నానన్నారు. సహకరించిన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నాపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టు కుంటానని, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషీ చేస్తానన్నారు.

## దీర్ఘ కాల ఫిర్యాదుల పై దృష్టి సారించాలి

### ప్రజావాణిలో మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ రాజు



**మల్కాజిగిరి, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** హైదరాబాద్ మహానగర పాలక సంస్థ మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శానిటేషన్, రెవెన్యూ విభాగాలకు సంబంధించి ఫిర్యాదుల వచ్చాయి. వాటిపై చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులు చెప్పారు. ప్రజల నుంచి దీర్ఘ కాలంగా వస్తున్న ఫిర్యాదులపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రాజు సూచించారు. వీధి మార్కెట్లలో చెత్త నియంత్రణ, ఇంజనీరింగ్ పనులలో నాణ్యత, టాక్స్ డిపార్ట్ మెంట్ సమయ పాలన, స్ట్రీట్ లైట్ల నిర్వహణ, అక్రమ నిర్మాణాలపై చర్యలు వంటి వాటిపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు సిబ్బందికి డీసీ ఆదేశాలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ శ్రీనివాస్ యాదవ్, ఈ ఈ లక్ష్మణ్, డీ.ఈ.మహేష్, దీపక్, రాజు, వేంకటేష్, మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

## రోడ్లను ధ్వంసం చేస్తున్న ఎయిర్టెల్ సంస్థ



**అనంతగిరి, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** అనంతగిరి మండల కేంద్రంలోని వివిధ గ్రామాలకు ఎయిర్టెల్ వారు ఫైబర్ వేయుటకు తారు రోడ్డులను సిసి రోడ్లను ఇష్టానుసారంగా డ్రిల్లింగ్ వేస్తూ రోడ్లను గుంతలమయం చేస్తూ ఉన్నారు. కానీ ఆర్ అండ్ బి అధికారులు గానీ గ్రామస్థాయి కార్యదర్శులు గాని పట్టించుకునే దాఖలాలు లేవు. ఎయిర్టెల్ వారు ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తున్నా ఏ అధికారి స్పందించక పోవడం గమనార్హం.

# ఎన్నికల హామీ మేరకు.. కరువు జిల్లాగా ప్రకటించాలి

- వర్షాభావ పరిస్థితుల్లో గతేడాది 18 వేల ఎకరాల్లో తగ్గిన వరి సాగు
- అధికారంలోకి వస్తే కరువు జిల్లాగా ప్రకటించి ఆదుకుంటామన్న అచ్చన్నాయుడు
- గంపెడాశతో రైతాంగం ఎదురు చూపులు

**శ్రీకాకుళం, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** జిల్లాలో గతేడాది సాధారణ వర్షపాతం కన్నా 6,132 మిలీ మీటర్లు నమోదుకాగా,2022 ఏడాది కన్నా గతేడాది 18 వేల ఎకరాలు వరి సాగు తగ్గింది.వర్ష పాతం తగ్గుదల, సాగు విస్తీర్ణం తగ్గడం, వర్షా భావ పరిస్థితుల్లో దిగుబడి తగ్గడం వంటి వివరాలు పరిశీలిస్తే గతేడాది జిల్లాలో ఏర్పడిన కరువు ఛాయలు అంచనా వేయవచ్చు.ఒక ప్రక్క వర్షా భావ పరిస్థితులు, మరో ప్రక్క ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక విధానాల ఫలితంగా జిల్లా రైతాంగం గడ్డు పరిస్థితిని ఎదుర్కొన్నారు. జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి,కరువు ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని రైతు సంఘాలు, వామ పక్ష పార్టీలు, ప్రజా సంఘాలు నిరసన కార్యక్రమాలు చేపట్టిన విషయం తెలిసిందే. మండల తహశీల్దార్ కార్యాలయాలు,గ్రామ సచివాలయాలు, జిల్లా కలక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు,నిరసన కార్యక్రమాలు రైతులు చేపట్టిన నాటి వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదు.రాజన్న రాజ్యం పేరిట రావణ కాష్టంగా మార్చింది.ఒక ప్రక్క కరువు,మరో ప్రక్క వెబ్ ల్యాండ్ భూమి రికార్డుల్లో 1బి, అడంగల్ జారీ కానందున బ్యాంకులు ద్వారా పంట రుణాలు పొందే అవకాశం కూడా రైతాంగం కోల్పోయి ఆర్థికంగా కృంగిపోయింది రైతాంగం. సమగ్ర భూసర్వే పేరిట జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ఫలితంగా తమ చేతుల్లో ఉన్న భూమి వేరొకరి పేర్లుతో రావడం, తన పేర్లు ఆన్లైన్ లో ఉన్న జాయింట్ ఎల్.పి.ఎం నెంబరు కేటాయించడం రైతులకు మరణ శాసనంగా మారింది. అదే సమయంలో ఎన్నికలు తరుణం సమీపిస్తున్నందున నాటి టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, ప్రస్తుత వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకుంటామని, రైతులకు తీవ్ర ప్రతిబంధకంగా మారిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేసి, తద్వారా ఏర్పడిన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అధికారం చేపట్టి రెండు నెలలు గడిచినా కరువు జిల్లా ఊసెత్తకపోవడం, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ వలన నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపకపోవడం ఆశ్చర్యాన్ని, ఆందోళనను గురిచేస్తుంది. జిల్లాలో గతేడాది 34,987 మిల్లీ మీటర్లు వర్షపాతం



అవసరం కాగా,28,855 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. జిల్లా వ్యాప్తంగా సాధారణ వర్షపాతం కన్నా 6,132 మిల్లీ మీటర్ల వర్షపాతం తక్కువగా నమోదు అయ్యింది.జిల్లా 2022లో సుమారు 3,77,355 ఎకరాల్లో వరి సాగు చేయగా,2023లో 18000 ఎకరాల్లో వరి సాగు తగ్గిపోయింది. గతేడాది వాస్తవానికి 3,98,750 ఎకరాల్లో వరి సాగు చేయాల్సి ఉండగా,3,59,350 ఎకరాల్లో మాత్రమే వరి సాగు చేసినట్లు అధికారుల గణాంకాలు చెబుతున్నాయి.వర్షా భావ పరిస్థితుల్లో సాగు విస్తీర్ణం తగ్గడమే కాకుండా దిగుబడి తగ్గింది.దీంతో రైతాంగం బ్యాంకులు ద్వారా రుణాలు అందక ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి మదుపులెట్టి పంటలు పండక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారు. నాడు ప్రతిపక్ష నాయకుడుగా ఉన్న కింజరాపు అచ్చన్నాయుడు ప్రస్తుతం వ్యవసాయ శాఖ మంత్రిగా ఉండడం నాడిచ్చిన కరువు జిల్లాగా ప్రకటిస్తామని హామీ అమలుకు ప్రభుత్వంలో కార్యాచరణకు నోచుకోకపోవడం విడ్డూరంగా ఉందని రైతులు వాపోతున్నారు. కరువు జిల్లాగా ప్రకటించి ఉంటే రైతులకు కొంత మేరకు ఉపశమనం కలిగేది. ఇప్పటికే ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయినందున పంట నష్ట పరిహారం రైతులకు అంది పెట్టుబడులకు అనువైన వాతావరణం నెలకొని ఉండేది.ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ప్రభుత్వం రద్దు చేసినందున వాస్త రైతులకు భూమి రికార్డుల్లో పేర్లు నమోదు చేసి 1బి, అడంగల్ జారీ చేసి ఉంటే బ్యాంకుల్లో రుణాలు పొందే అవకాశం లభించేదని రైతులు అంటున్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సబ్సిడీ ద్వారా అందించి ఉంటే రైతుల ఉపశమనం కలిగి ఉండేదని భావిస్తున్నారు.ఇవేమీ చేయకుండా రైతులకు ఆగష్టు 15 వ తేది నుండి 45 రోజుల పాటు రెవెన్యూ సదస్సులు పెట్టి భూ సమస్యలు పరిష్కారం చేస్తామని ప్రకటించడంతో ఆంతర్యం ఏమిటని రైతులు ప్రశ్నించారు. వాస్తవంగా గ్రామాల్లో సదస్సులు పెట్టినప్పుడు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులు పరిష్కరించిన పరిస్థితి ఇప్పటి వరకూ ఎన్నడూ జరగలేదని,ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ సదస్సులు పరిస్థితి అంతేనని పరిశీలకులు భావిస్తున్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతుల సమస్యలు పరిష్కారం కోసం ముందుకు రావాలని, కాయకల్ప చికిత్సలతో పరిష్కారం కావని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.



ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు 76వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హర్ హర్ ఘర్ తిరంగా అభ్యాన్ కార్యక్రమంలో భాగంగా అంబర్ పేట లాక్కోటియా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జాతీయ జెండాలను పంపిణీ చేశారు. బిజెపి సీనియర్ నాయకుడు ఏ.యశ్వంత్ ఆధ్వర్యంలో ఏబీవీ ఫౌండేషన్ ద్వారా పిల్లలకు జాతీయ జెండాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య కిషన్ రెడ్డి, సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్ రావులు పాల్గొని విద్యార్థులకు జాతీయ జెండాలను అందజేశారు.

*-అంబర్ పేట్, ఆగస్ట్ 12 (నిఘా న్యూస్):*

## ఖమ్మం ఖిల్లాను పరిశీలించిన ఎంపీ రఘురాంరెడ్డి



**ఖమ్మం, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** నగరం నడిబొడ్డున ఉన్న చారిత్రక ఖిల్లాను ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి సోమవారం పరిశీలించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి ఖిల్లాను ఎక్కారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఖిల్లా పైకిరోప్ వే ఏర్పాటుకు ఆమోదం తెలిపిందని ప్రకటించారు. ఇదిపూర్తయితే రాష్ట్రంలో మంచి పర్యాటక కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఖిల్లా పైన కలియతిరిగి చేపట్టాల్సినఅభివృద్ధిపనులు,పర్యాటకులకుకల్పించాల్సిన సౌకర్యాల పై మంత్రులు,ఎంపీ చర్చించారు.ఈ కార్యక్రమంలో పర్యాటక, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లవి పాఠశాలలో మిశ్రమ సంస్కృతి కార్యక్రమం



**బోడుప్పల్, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** సంస్కృతి, సాంప్రదాయాలు ఆ దేశపు అలవాట్లను, పద్ధతులను తెలియజేస్తాయి. అటువంటి ఇతర దేశాల సంస్కృతులను తెలుసుకోవడం ద్వారా విద్యార్థుల జ్ఞాన సమపార్జన మరింత వేగ వంతమవుతుందనే ఉద్దేశంతో పల్లవి మోడల్ స్కూల్ బోడుప్పల్ లో సోమవారం మిశ్రమ సంస్కృతి అనే కార్యక్రమాన్ని పాఠశాలప్రిన్సిపల్తనూజఆధ్వర్యంలో నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా రష్యా కు చెందిన నిష్ణాతులైన ఆంగ్ల ఉపాధ్యాయురాలు ఇరినా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భారతదేశ సంస్కృతిని తెలియజేసేలా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. తర్వాత రష్యా దేశస్థుల ఆహారపుట అలవాట్లు, సంస్కృతులు, వారి జాతీయ చిహ్నాలు మొదలైన ముఖ్య విషయాలను చిన్నారులు ప్రదర్శించారు. ఇరినా విద్యార్థులకు క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రష్యా దేశపు ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కిర్లంపూడి మండల తెలుగు యువత అధ్యక్షులు కాశీ విశ్వనాథ్ పుట్టినరోజు వేడుకలు కాకినాడ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి బోదిరెడ్ల సుబ్బారావు, బొడ్డేటి సుమన్ ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు.ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరైనారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ, కిర్లంపూడి జగ్గంపేట మండలాల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు, మారిశెట్టి భద్రం, బోదిరెడ్ల సుబ్బారావు, బొడ్డేటి సుమన్, పెనుమర్తి భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

*-కాకినాడ, ఆగస్టు 12 (నిఘా న్యూస్):*

## మాదిగ ఉపకులాల ర్యాలీని విజయవంతం చేయండి

**ఏంఆర్పిఎస్ ధర్మారం మండల శాఖ అధ్యక్షులు మద్దునాల మల్లేశం**



**ధర్మపురి, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** హైదరాబాద్ లో 13వ తేదిన జరుగు మాదిగ, మాదిగ ఉప కులాల విజయోత్సవ ర్యాలీలో మాదిగ ఉప కులాల నాయకులు,అధికారులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలని ఏంఆర్పిఎస్ ధర్మారం మండల శాఖ అధ్యక్షులు మద్దునాల మల్లేశం మాదిగ, అధికార ప్రతినిధి సాతరాజుల సుమన్ కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ, మాదిగ ఉప కులాల ఆకాంక్ష ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ సుప్రీంకోర్టు న్యాయమూర్తుల తీర్పు నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలుపుతూ ఈనెల 13 మంగళవారం రోజున ఏబిసిడి వర్గీకరణ సాధకుడు మాదిగ దళపతి మందకృష్ణ మాదిగ హైదరాబాద్ కు విచ్చేస్తున్న సందర్భంగా హైదరాబాద్ లో మాదిగల విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి బషీర్ బాగ్ చౌరస్తా మీదుగా డాక్టర్.బాబు జగ్జీవన్ రావు విగ్రహం వరకు భారీ ప్రదర్శన హైదరాబాదులో ఉన్నందున ధర్మపురి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి ఎంఆర్పిఎస్ కార్యకర్తలు,మాదిగ ఉప కూలాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

## అన్నాన్ని వృధా చేయకండి

- సమాచారం అందించండి నిరుపేదల ఆకలి తీరుస్తాం
- మా అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు



**లోకేశ్వరం, ఆగష్టు 12 (నిఘా న్యూస్):** మండలంలోని ధర్మోరా గ్రామానికి చెందిన మా అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు నిరుపేదల ఆకలి తీర్చడం కోసం తనవంతుగా చేస్తున్న ప్రయత్నం ఇదివరకు ఎన్నో సేవలు చేసి అరుదైన అవార్డులు అందుకున్నాడు. సేవ చేయడం అంటే చాలా సంతోషం వివాది శు భకార్యాల్లో పండగలో చాలామంది ఎంత ఫుడ్ వేస్ట్ చేస్తున్నారు అంటే, చూస్తే బాధ అనిపిస్తుంది. దయచేసి మన నెక్స్ట్ జనరేషన్ వాళ్ళకి ఆహార ధాన్యాలు నిల్వ ఉంచేటట్టు చేయాలి అంటే, తినేటప్పుడు మనకు ఎంత అవసరమో అంతే ఆహారాన్ని వేసుకుని, దయచేసి వృధాని అరికట్టండి. రోజురోజుకీ వ్యవసాయం చేసే రైతులు తగ్గిపోతున్నారు దీనివల్ల ఆహార ధాన్యాలు కొరత కూడా ఎక్కువగా ఉంది. అలాగే ఫంక్షన్స్ లో ఆహారాన్ని వృధా చేస్తున్నారు. దీనివల్ల మనం భవిష్యత్తులో నేచురల్ ఆహార ధాన్యాలు కాకుండా, ప్లాస్టిక్ బియ్యం తినవలసి వస్తదేమో అనిపిస్తుంది. కనుక దయచేసి ఆహారం వృధాని అరికట్టండి. మీ ఫంక్షన్లో ఆహార పదార్థాలు మిగిలిపోతే దయచేసి సాయంత్రం 5 గంటల లోపు మాకు 9912267973 ఫోన్ చేసి సమాచారాన్ని అందివ్వండి. మేము వాటిని నిరుపేదలకు అభాగ్యులకు అనాథలకు అందిస్తాం అని అన్నారు.

## దేవాలయ సభ్యత్వానికి ఐదు వేలు

- ఐదు వేల నిబంధనను ఉపసంహరించుకోవాలి
- గ్రామ పెద్దలకు న్యాయవాది శ్రీకాంత్ విజ్ఞప్తి



**అంబర్ పేట, ఆగస్ట్ 12 (నిఘా న్యూస్):** అంబర్ పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం హర్షనీయమని సామాజిక కార్యకర్త, న్యాయవాది దేవరుప్పుల శ్రీకాంత్ అన్నారు. అయితే కొత్త సభ్యత్వ నమోదు కోసం ఒక్కొక్కరి నుంచి ఐదు వేల రూపాయలు వసూలు చేయడం సబబు కాదని ఆయన పేర్కొన్నారు. అంబర్ పేట గ్రామంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో ఉన్నారని, ఇందులో చాలామంది కులవృత్తుల ఆధారంగా జీవనోపాధిని కొనసాగిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. కరోనా మహమ్మారి, అంబర్ పేట లో నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ కారణంగా కులవృత్తులు చేసుకునేవారు జీవనోపాధిని కోల్పోవాల్సి వచ్చిందని ఆయన తెలిపారు. ముఖ్యంగా కుమ్మరి బస్తీలో కుండలు తయారు చేసేకుమ్మరి కులస్తులు,అలాగేవెదురు బుట్టలు తయారు చేసేవారు, పూలు అమ్ముకునే వారు,డప్పు వాయిద్యాలు వాయించేవారు, హెయిర్ సెలూన్ షాపులు నిర్వహించేవారు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని తెలిపారు. అంబర్ పేట గ్రామంలో కులవృత్తులు చేసుకునే జీవనోపాధి పొందేవారిలో చాలామందికి దేవస్థాన సేవా సమితిలో సభ్యత్వం లేదని, సభ్యత్వం ఇస్తే అమ్మ వారి సేవలో భాగస్వాముల మైదామని గత కొన్ని ఏళ్లుగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా అంబర్ పేట గ్రామస్తులు సభ్యత్వానికి వెయ్యి రూపాయలు, దేవాలయ అభివృద్ధికి రూ.4 వేలు చెల్లించే పరిస్థితుల్లో లేరని ఆయన తెలిపారు. దీంతో చాలామంది ఐదు వేలు చెల్లించి సభ్యత్వం తీసుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారని శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ విషయంలో అంబర్ పేట పుర ప్రముఖులు,పెద్దలు స్పందించి ఐదు వేల రూపాయల మెంబర్షిప్ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని ఆయన కోరారు. అందరికీ ఆమోగ్యమైన విధంగా మెంబర్షిప్ రుసుమును వసూలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డెవలప్మెంట్ పేరుతో తీసుకుంటున్న డబ్బులు ఇష్టపూర్వకంగా ఇస్తే తీసుకోవాలని ఆయన సూచించారు.

## పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న విజిలెన్స్ బృందం



**వలిగొండ, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని చిత్తాపురం గ్రామ శివారులో లోని నోముల మత్స్యగిరి వ్యవసాయ బావి ద గ్గర అక్రమంగా నిలువచేసిన 92 బస్తాల పిడిఎస్ బియ్యాన్ని సోమవారం బొక్క బాలమని డిప్యూటీ తహసిల్దార్ సివిల్ సప్లై చౌటుప్పల్ డివిజన్ పక్కా సమాచారంతో విజిలెన్స్ సీఐ షేక్ గౌస్ వారి సిబ్బందితో 92 బస్తాల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. అక్రమంగా నిలువ చేసిన బియ్యంకి పర్మిషన్ గురించి మత్స్యగిరిని అడగగా భువనగిరి మండలం పచర్ల బోర్డు తండాకు చెందిన ధరావత్ మహేందర్ కు చెందినవని తెలిపాడు. ధారావత్ మహేందర్ వలిగొండ మండలంలోని గ్రామాలలో తక్కువ ధరకు తీసుకొని ఎక్కువ రేటుకు అమ్ముతున్నాడు. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా పిడిఎస్ బియ్యం వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాడు. ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నాడని 92 బ్యాగుల పిడియస్ బియ్యం దాదాపు 52 క్వింటాలు ఉంటాయని తెలిపారు. విజిలెన్స్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వలిగొండ ఎస్సై డి మహేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



సర్ మౌంట్ స్కూల్ డైరెక్టర్ శ్రావ్య రెడ్డి తన జన్మదిన వేడుకలను సోమవారం శ్రీకృష్ణ వృద్ధాఆశ్రమంలో జరుపుకున్నారు. వృద్ధులకు ఒక్కరోజు అయిన సేవ చేసే భాగ్యం తనకి లభించి నందుకు సంతోషంగా ఉందని ఆమె పేర్కొన్నారు.

*-చిలుకా నగర్, ఆగస్టు 12 (నిఘా న్యూస్):*

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య



**ఉప్పల్, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామంతపూర్ లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం రామంతపూర్ శారదా నగర్ లో నివసించే కేశవత్ కిరణ్ కుమార్ (28) పాల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. పాల వ్యాపారం చేస్తున్న బూత్ లో సీలింగ్ ఫ్యాన్ కు విద్యుత్ వైర్ తో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సంఘటన స్థలానికి సోదరుడు రఘు చేరుకొని కిందికి దింపారు. ఆర్థిక ఇబ్బందుల వల్లే తన సోదరుడు మరణించారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుల పేర్కొన్నారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## తెలుగు తల్లి వృద్ధాశ్రమంలో అన్నదానం



**చంద్రగిరి, 12 ఆగస్ట్ (నిఘా న్యూస్):** టిడిపి చంద్రగిరి నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కె.సావిత్రి జన్మదినం సందర్భంగా తెలుగు తల్లి వృద్ధాశ్రమంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తెలుగు తల్లి వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.వృద్ధాశ్రమంలోని వృద్ధులు ఆమెను ఆశీర్వదించారు. అనంతరం కె.సావిత్రి, వృద్ధాశ్రమంలో స్వయంగా వారి చేతులు మీదుగా అన్నం పెట్టి వడ్డించారు.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నా భర్తను స్వదేశానికి రప్పించండి

**ఇమ్మిగ్రేషన్ అధికారులకు వినతి**



**ముధోల్, ఆగష్టు 12 (నిఘా న్యూస్):** కువైట్ దేశంలో చిక్కుకున్న నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని రువ్వి గ్రామానికి చెందిన రాథోడ్ నాందేవ్ ను స్వదేశానికి తిరిగి తెచ్చే విధంగా తక్షణమే చర్యలు చేపట్టాలని పాస్ పోర్ట్, ఇమ్మిగ్రేషన్ అధికారి అమిత్ కుమార్ ను హైదరాబాద్ లో బాల్కొండ మాజీ ఎమ్మెల్యే, టీఎస్ఎండీసీ ఛైర్మన్ ఇరవత్రి అనిల్ ఆధ్వర్యంలో సోమవారం బాధితుడు కుటుంబ సభ్యులు కలిశారు. క్లీనింగ్ అని చెప్పి ఏజెంట్ మాయమాటలు చెప్పి, కువైట్ దేశానికి పంపించడంతో అక్కడ ఎడారిలో ఒంటెలు మేపుతూ నాభర్త నానా ఇబ్బందుల పాలవుతున్నాడని ఆమె వాపోయారు. తక్షణం స్పందిచి నాందేవ్ ను స్వదేశానికి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ మంద భీం రెడ్డి, తెలంగాణ జనసమితి ముధోల్ నియోజక వర్గ ఇంచార్జి సర్దార్ వినోద్ కుమార్, నాందేవ్ భార్య రాథోడ్ లక్ష్మి, కుమారుడు శ్రీకాంత్, నాయకులు నరహరి గౌడ్, నరేందర్, రంజిత్ ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రమేష్ బాబు నూతనంగా బాధ్యతలు చేపట్టారు. సీఐ రమేష్ బాబును తుమ్మలపెంట టిడిపి నాయకుడు తోట నాగమల్లారెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకొని సిఐ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

*–కొలిమిగుండ్ల ఆగస్టు 12 (నిఘా న్యూస్):*

## జీవీఎంసీ కార్మికులకు... కొత్త వేతనాలు ఇవ్వాలి




**విశాఖపట్నం, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** జీవో ఎంఎస్ నెంబర్ 36 ప్రకారం యు జి డి కార్మికులకు కొత్త వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ విశాఖ జీవీఎంసీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు సోమవారం నిరసన ప్రదర్శన నిర్వహించింది. అనంతరం జీవీఎంసీ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించింది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు వెంకటరెడ్డి మాట్లాడుతూ కార్మికులకు మార్చి నెల వేతనాలు పెరగాల్సి ఉందన్నారు కొత్త వేతనాలు ఏరియర్స్ తో పాటు చెల్లించాలన్నారు.

## మాదక ద్రవ్యాలను తరిమి కొడదాం

### వలిగొండలో డిగ్రీ విద్యార్థుల ప్రతిజ్ఞ



**వలిగొండ, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పట్టణ కేంద్రంలోని ప్రగతి డిగ్రీ కళాశాలలో సోమవారం అంగన్వాడి టీచర్స్ ఆధ్వర్యంలో విద్యార్థులచే మాదక ద్రవ్య రహిత భారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గంగాపురం శ్రీనివాస్ కళాశాల యజమాన్య సభ్యులు గడ్డమీది ధనంజయ గంగాపురం గిరిబాబు ఈతాప శ్రీశైలం రాపోలు ప్రణయ్ కుమార్, అధ్యాపకులు దంతూరి గోపి, దయాకర్ రెడ్డి, జయసుధ, స్థానిక అంగన్వాడి టీచర్లు బి సోమేశ్వరి, పి ఉపేంద్ర ,సిహెచ్ సబిత, కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బైక్ పై విరిగిపడ్డ చెట్టు



**ఉప్పల్, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** ఉప్పల్ లో ఈదురు గాలులు, వర్ష బీభత్సానికి ఉప్పల్ డివిజన్ పరిధిలోని సెవెన్ హిల్స్ కాలనీ పరిధిలో ఒక్కసారిగా తుమ్మ చెట్టు బైకుపై విరిగిపడింది. అదృష్టవశాత్తు రహదారిపై ఎవరూ లేక పోవడంతో ప్రమాదం తప్పింది. కాలనీ ప్రజలు వెంటనే ఎవడం ఈవిడిఎం అధికార బృందానికి సమాచారం అందించగా, రంగంలోకి దిగిన బృందం చెట్టు కొమ్మలను తొలగించింది. ఈ ఘటనలో బైకు ధ్వంసం అయింది.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన అనిత



**బాలాపూర్, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఎస్పీ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ నాయకులు గుడ్ల శ్రీనివాస్ మహారాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కెఎల్ఆర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దేపా భాస్కర్ రెడ్డి పుట్టగాళ్ళ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డును బాగుచేయించిన మాజి ఎంపీటీసీ



**లోకేశ్వరం, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** మండలం వట్టోలి గ్రామం నుండి రాయపూర్ కాండ్లీ గ్రామానికి వెళ్లే రహదారి వర్షాలకు దెబ్బతినడంతో మాజీ ఎంపీటీసీ దత్తు పటేల్, తన స్వంత డబ్బులతో మొరం వేయించి మరమ్మతులు చేయించారు రోడ్డుపై గుంతలు ఏర్పడి ప్రజలు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని తెలిసి ప్రమాదకరంగా మారిన గుంతలను పూడ్చాడు ఆయన చేసిన మంచి పనికి గ్రామస్తులు అభినందించారు ఈ కార్యక్రమంలో వినోద్ తదితరులు ఉన్నారు.

## ముధోల్ లో రైతు రచ్చబండ..

## కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్





**ముధోల్, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో రైతు రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే ఎండేల లక్ష్మీనారాయణ, నిర్మల్ జిల్లా అధ్యక్షులు అంజు కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అధికారంలోకి అనేక హామీలు గ్యారంటీలు ఇచ్చి ఇప్పటివరకు ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ఉన్న కాంగ్రెస్ మొండి వైఖరిని అసెంబ్లీ లో ప్రశ్నించే విధంగా మరియు ఇప్పటివరకు బిజెపి ఎమ్మెల్యేల నియోజకవర్గలలో అభివృద్ధికి ఒక్కరూపాయి కూడా కేటాయించని రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ సర్కార్ ను అసెంబ్లీ సాక్షిగా నిలదిసే విధంగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందే నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదం తో అలాంటిది కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే జాబ్ క్యాలండర్ వేసి నియామకాలు చేపడతానని ఇప్పటివరకు జాబ్ క్యాలండర్ నియామకాల గురించి, రైతన్నలకు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 2 లక్షల వరకు రుణమాఫీ, ఎకరానికి 15 వేలు పెట్టుబడి సాయం, కౌలు రైతులకు 15 వేలు ఆర్థిక సాయం, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేలు ఆర్థిక సహకారం అందిస్తామని, రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇస్తామని శాసనసభ ఎన్నికల సమయంలో చెప్పి అధికారంలోకి వచ్చి,7 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా కాలాయాపన చేస్తున్న కాంగ్రెస్ నిర్లక్ష్య వైఖరిని ప్రశ్నించారు. రేవంత్ సర్కార్ ఎడునెలలలో చేసిన అవినీతి, గత ప్రభుత్వం కెసిఆర్ తో దోస్తిని బట్టబయలు చేసేవిధంగా,రాష్ట్రంలో ప్రశ్నించే వారిపై నిర్బంధలు అక్రమ కేసులు గాడి తప్పిన పోలీస్ వ్యవస్థ వంటి అంశాలు ప్రజా సమస్యలు అసెంబ్లీలో లేవనేత్తి రేవంత్ సర్కార్ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టే విధంగా పలు అంశాల పైన చర్చించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సీనియర్ నాయకులు, కార్యకర్తలు రైతుల తదితరులు పాల్గొన్నారు.

## చేనేత పథకాలు యధావిధిగా కొనసాగించాలి

### చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి



**మోత్కూరు, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** చేనేత బీమాతో పాటు నూలుపై సబ్సిడీ, త్రిఫ్ట్ పథకాన్ని కూడ యధావిధిగా కొనసాగించాలని సోమవారం చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం కార్యనిర్వాహణాధికారి జగన్ మోహన్ ప్రసాద్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు మాట్లాడుతూ ప్రభుత్వం చేనేత బీమా అమలు చేస్తుంన్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ,త్రిఫ్ట్ పథకం ఈ సం.రం నవంబర్ నెలలో ముగుస్తుంన్నందున కార్మికులకు ఆ డబ్బులు చెల్లించి,మళ్ళీ త్రిఫ్ట్ పథకాన్ని పునఃప్రారంబించాలని అన్నారు. నూలుపై సబ్సిడి మధ్యవర్తులు లేకుండా గత ప్రభుత్వం మాదిరిగా ప్రతి నెల కార్మికుల బ్యాంకు ఖాతల్లో జమ చేసే విధంగా చర్యలు చేపట్టాలని, నూలు,రంగులు, రసాయనాలపై కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న జి.ఎస్.టి పూర్తిగా తొలగించాలని చేనేత కార్మికులు బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలు మాఫి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు గుండు అరుణ్ కూరపాటి బిక్షం,గుండు ఆనంద్ ఎలగందుల అంబాదాస్,సతీష్,కూరపాటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

### ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్



**ముధోల్, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** మండలానికి చెందిన.62 మంది లబ్ధిదారులకు 15 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సోమవారం క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించడం ద్వారా భరోసాగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆరోగ్యరీత్యా ఆదుకుంటుందని అన్నారు. అనంతరం, క్యాంప్ ఆఫీస్ నందు మండల సంభందిత అన్ని శాఖల అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు కలిసి ఒకరి కోకరు సమన్వయంతో పని చేయాలని, విద్య వైద్యం ఇరిగేషన్,డ్రైనేజీ, సాగునీరు,తాగునీరు సమస్యలను పరిష్కరించాలని, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని, చెరువులను కాపాడుతూ,ఆధునీకరించాలని, వివిధ సమస్యలపై సమావేశంలో మాట్లాడారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల మాజీ సర్పంచులు,ఎంపీటీసీ లు ఆయా గ్రామాల బీజేపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## మేడిపల్లిలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

- విద్యారంగ సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్




**మేడిపల్లి, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక ఉప్పల్ డిపో కార్యాలయం వద్ద సోమవారం 89 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరై శ్వేతా అరుణ పతాకాన్ని ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకపూర్వమే దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో భగత్ సింగ్, రాజ్ గుర్, సుఖ్ దేవ్, ఆజాద్ ల ఇంకా ఎందరో వీరుల ఆశయ సాధన కోసం బబ్రుద్దీన్ బాసు, ప్రేమ్ నారాయణ భార్గవ్ ల నాయకత్వంలో 1936 ఆగస్టు12 న అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆవిర్భవించింది. స్వాతంత్ర్య ఉద్యమంలో పొత్తిళ్లలోనే పిడికిళ్లు బిగించి స్వాతంత్ర్యము మా జన్మ హక్కు అంటూ నినదించి విప్లవ కిషోరుల బలిదానం చేసిన ఘనమైన చరిత్ర కలిగిన దేశములోనే ఏకైక విద్యార్థి సంఘం అన్నారు. పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై, శాస్త్రీయ విద్య, కామన్ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ 88 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటి నుంచి నేటివరకు గల్లి నుండి డిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలే ఊపిరిగా – పోరాటాలే ప్రాణంగా – విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోరాడే సంఘం అన్నారు. వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై అలుపెరుగని సమరశీల పోరాటాలు చేసి దేశంలో ఎన్నో విజయాలు సాధించింది. విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో నిమగ్నమైన అఖిల భారత విద్యార్థి సమాఖ్య 88 వసంతాలు పూర్తిచేసుకుని 89వ సంవత్సరంలోకి అడుగు పెట్టిందన్నారు. భవిష్యత్తులో పాలకులు అవలంబిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై ఏఐఎస్ఎఫ్ గా పోరాడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ నాగజ్యోతి, మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్, ఉపాధ్యక్షులు హరీష్, మహేష్ ఆదిత్య, శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖుల విగ్రహాలను శుభ్రం చేసిన నేతలు




**వరంగల్, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** స్వతంత్ర సమరయోధులు సర్దార్ వల్లభాయ్ పటేల్ సుభాష్ చంద్రబోస్ మహాత్మా గాంధీజీ విగ్రహాలకు బిజెపి నాయకులు సోమవారం శుభ్రం చేసి బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆదేశాల మేరకు 40 వ డివిజన్ అధ్యక్షులు ఆకుతోట రాజు ఆధ్వర్యంలో హర్ఘర్ తిరంగా అభినయ్ కార్యక్రమంలో భాగంగా నగరంలో 40 డివిజన్లో సర్దార్ వల్లభాయ్ పటేల్, సుభాష్ చంద్రబోస్, మహాత్మా గాంధీ విగ్రహాలను శుభ్రం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆకుతోట రాజు మాట్లాడుతూ దేశం కోసం నిస్వార్థంగా తమ జీవితాలను త్యాగం చేసిన గొప్ప నాయకులను మనమందరం స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైరి నాగరాజు, సీనియర్ నాయకులు మాచర్ల దీందయాల్, చెన్నారావు, ఆవు నూరి సంతోష్ తాటిపాముల శరత్ కుమార్ మాదాటి సందీప్ లింగమూర్తి వెళ్లండి సుధాకర్ మేకల లింగమూర్తి చీర అశోక్ తదితర బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫలహార బండి ఊరేగింపు



**నాచారం, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** బోనాల పండుగ సందర్భంగా ఆదివారం రాత్రి మల్లాపూర్, మీర్ పేట్ లలో శాంతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మల్లికార్జున నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యాదవ్ స్ట్రీట్ లో, మీర్పేట్ చాణిక్యపురి కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి పలహార బండ్ల ఊరేగింపు ఉత్సవాల్లో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొన్నారు. అమ్మవారి పలహార బండ్ల ఊరేగింపు అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి యూత్ క్లబ్, మల్లికార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, చాణక్యపురి కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ను ఘనంగా సత్కరించారు.

## విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ




**హైదరాబాద్, ఆగస్ట్ 12 (నిఘా న్యూస్):** జడ్పీ హైస్కూలు విద్యార్థులతో కలిసి ఆర్క్ సెర్వ్ సంస్థ తన పదో వార్షికోత్సవాన్ని జరుపుకున్నట్లు సంస్థ సీఈఓ క్రిస్ బాబెల్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ అగ్రశ్రేణి విద్యార్థులు సాధించిన విజయాలకు బహుమతులు ఇవ్వడంతో పాటు స్థానిక విద్యా కార్యక్రమాలకు మద్దతు పలికామన్నారు. 2022లో మణికొండ జడ్పీ హైస్కూలును దత్తత చేసుకున్నప్పటి నుంచి ఆర్క్ సెర్వ్ సంస్థ తన సీఎస్ఆర్ కార్యక్రమాలతో 1,473 మంది పిల్లలపై సానుకూల ప్రభావం చూపిందన్నారు. ఇక్కడి ఉపాధ్యాయుల కొరతను తీర్చేందుకు పీపుల్స్ హెల్పింగ్ చిల్డ్రన్ అనే సంస్థకు రూ.8 లక్షల విరాళం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రొడక్ట్ మేనేజ్మెంట్ ఈవీపీ మైఖేల్ లిన్, వైస్ ప్రెసిడెంట్, జీఎం అంబరీష్ కుమార్, హెచ్ఆర్ డైరెక్టర్ కరుణ గెడ్డం, ఫెసిలిటీస్, అడ్మినిస్ట్రేషన్ మేనేజర్, సిఎస్ఆర్ లీడ్ స్వాతి తిరునగరి పాల్గొన్నారు.

## కోడి పందాలపై పోలీసుల దాడి

### ఏడుగురు పందెం రాయుళ్ల అరెస్ట్



**కూచిపూడి, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** కృష్ణా జిల్లా ఎస్పీ గంగాధర రావు ఆదేశాల మేరకు గుడివాడ డిఎస్పీ శ్రీకాంత్ పర్యవేక్షణలో పామర్రు సర్కిల్ ఇన్స్పెక్టర్ సుభాకర్ ఆధ్వర్యంలో కూచిపూడి ఎస్సై సుబ్రహ్మణ్యంకు రాబడిన రహస్య సమాచారంతో వారి సిబ్బంది వెంటబెటుకోని కూచిపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని అయ్యంకి గ్రామంలో బహిరంగ ప్రదేశంలో అయ్యంకి, చిన్నముత్తేవి గ్రామాలకు చెందిన కొంత మంది వ్యక్తులు కోడి పుంజుల కాళ్ళకు కత్తులు కట్టి డబ్బులు ఫణంగా పెట్టి వాటి ప్రాణములకు హాని కలిగే విదంగా కోడి పందెం వేయుచుండగా, వారిలోని కొంతమందిని పట్టుకోని వారి వద్ద నుండి 3460 రూపాయల నగదు, కాలుకి కత్తి కట్టి ఉన్న ఒక కోడిని స్వాధీనం చేసుకొని, అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. మండలంలో ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తే వారిపై కఠిన మైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మహనీయుల విగ్రహాలను శుభ్ర పరచిన నేతలు



**తూప్రాన్, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ ఘర్ ఘర్ తిరంగా వారోత్సవాల్లో భాగంగా బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్, బాబుజగ్ జీవన్ రావు విగ్రహాలకు శుభ్రపరిచి అట్టి మహనీయులకు పూలమాలతో అలంకరించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షుడు భూమనగారి జానకిరామ్ గౌడ్ మాట్లాడుతూ దేశానికి ఆదర్శమూర్తి బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఎనలేని కీర్తి ప్రతిష్టలను తెచ్చిపెట్టిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తాటి విట్టల్, ఎస్సీ మోక్ష అధ్యక్షుడు సంఖ్య యాదగిరి, మండల ఇన్చార్జ్ రామునిగారి మహేష్ గౌడ్ ఎస్సీ మోక్ష ఉపాధ్యక్షుడు పర్స పోచేందర్, టౌన్ ఉప అధ్యక్షుడు పోతరాజ్ నాగరాజ్, యువ మోర్చా అధ్యక్షుడు సంతోష్, సిద్ధిరాములు, నర్సింగ్ పలువురు పాల్గొని విజయవంతం చేశారు.

# పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి



## శేరి లింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** శేరిలింగంపల్లి నియోజకవర్గ జర్నలిస్టుల ఇళ్ల కల సాకారం చేయటానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ పేర్కొన్నారు. టీయూడబ్ల్యూజె -ఐజేయూ శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యేగా ఎన్నికైన గాంధీని సన్మానించారు. అదేవిధంగా నూతన కమిటీ కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కొండా విజయ్ మాట్లాడుతూ చందానగర్ సర్వే నంబర్ 174 లో ఒక ఎకరా భూమిని కేటాయింపజేసినందుకు జర్నలిస్టుల అందరి తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఆ స్థలంలో ఇళ్ళు నిర్మించి ఇచ్చేలా చొరవ చూపాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా పనిచేసే పాత్రికేయుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని గాంధీ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం జర్నలిస్టుల సొంత ఇంటి కలను సాకారం చేయటానికి అడుగులు వేస్తున్నారని,ఇప్పటికే ఐజేయూ జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డిని ప్రెస్ అకాడమీ చైర్మన్ గా నియమించి పలు దఫాలుగా చర్చించి ముందుకు వెళ్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎండి సలీమ్ పాషా,శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులు కొండా విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు అశోక్ యాదవ్, ప్రణయ్ ముదిరాజ్, డి శ్రీనివాస్,మల్లేష్, కోశాధికారి వరుణ్ గోవర్ధన్ రెడ్డి,జాయింట్ సెక్రటరీలు సాద నరేష్, ప్రవీణ్ గోవర్ధన్ రెడ్డి,నాగరత్నం ఆర్గనైజింగ్ సెక్రటరీ యాసిన్ క్రమ శిక్షణ కమిటీ కన్వీనర్ మాధవ రెడ్డి,క్రమ శిక్షణ కమిటీ కో కన్వీనర్ దూపం ప్రసాద్, సభ్యులు శంకర్ స్పోర్ట్స్ కమిటీ మెంబెర్స్ అనిల్ రెడ్డి, జయరాం, ప్రభాకర్, కార్యవర్గ సభ్యులు రమేష్, శంకర్, నర్సింహ్మా మహేందర్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి






## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్
## ముస్తాబాద్ ఎస్సై గణేష్

**ముస్తాబాద్, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై గణేష్ ఆధ్వర్యంలో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సమాజంలో మంచి జీవితాన్ని అలవర్చుకోవాలని ఎస్సై సూచించారు. ఎలాంటి నేరాలకు పాల్పడవద్దని జీవితం చాలా విలువైందని నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. పలువురు ప్రశంసించే విధంగా జీవించాలని అవగాహన కల్పించారు.అనంతరం పోతుగల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఎస్సై గణేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాగా చదివి ఉన్నతంగా ఎదగాలని, పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. తదుపరి విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రియమ్మైన మిత్రులారా, ఏ దేశానికైనా యువతే శక్తి, సమాజం దేశం అభివృద్ధిలో యువత శక్తి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కాబట్టి, మాదకద్రవ్య రహిత భారత్ ప్రచారంలో గరిష్ట సంఖ్యలో యువత చేరడం చాలా ముఖ్యం. దేశం ఈ సవాలును స్వీకరిస్తూ, ఈ రోజు మనం నషా ముక్త్ భారత్ అభియాన్ క్రింద ఐక్యమై ప్రతిజ్ఞ తీసుకుందాం. సమాజం, కుటుంబం, స్నేహితులు మాత్రమే కాకుండా మనం కూడ మాదకద్రవ్య రహితముగా అవుతామని ప్రతిజ్ఞ చేస్తున్నాను. ఎందుకంటే మార్పు మనతోనే ప్రారంభం కావాలి. కాబట్టి మనమందరం కలిసి మన సిరిసిల్ల జిల్లాను మాదకద్రవ్యల రహితంగా మార్చేందుకు గట్టి నిర్ణయం తీసుకుందాం. నా దేశాన్ని మాదకద్రవ్యాల రహితంగా మార్చడానికి నా శక్తి మేరకు నేను చేయగలిగినదంతా చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. అంటూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ముందస్తుగా వాహనాలు తనిఖీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ యోగి కుటుంబాన్ని ఆదుకోవాలి



## నిర్మల్ టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కమిటీ

**నిర్మల్, ఆగష్టు 12 (నిఘా న్యూస్):** లో వరంగల్ యువ జర్నలిస్ట్ యోగి రెడ్డి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని నిర్మల్ టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య కోరారు, నిర్మల్ పట్టణంలోని ఐబి సమావేశం అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ యువ జర్నలిస్టు యోగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన తీవ్రంగా దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో జీవితాలు దయనీయ స్థితిలో గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు వేజ్ బోర్డు అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు కనీస వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునర్వృతం కాకుండా జర్నలిస్టుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని పాలకులను కోరారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉంటేనే సమస్యలు,పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఆర్థికంగా కొట్టుమిట్టాడుతున్న జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. జర్నలిస్టులు ఆత్మహత్యలు చేసుకోవద్దని కోరారు.ఈ సందర్భంగా యోగి రెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుమ్ముల అశోక్, జల్ద మనోజ్, జిల్లా స్పెషల్ మీడియా కన్వీనర్ డి.యేగెష్, జిల్లా కోశాధికారి ప్రశాంత్ జిల్లా కార్యదర్శి హనుమాన్లు జిల్లా కమిటీ సభ్యులు రవి, పూర్ణచంద్, గైని భోజన తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

- విద్య కాషాయకరణ, ప్రైవేటీకరణపై అప్రమత్తంగా ఉండాలి
- ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**తిరుపతి, అగస్టు 12 (నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన విద్యా విధానంపై అప్రమత్తంగా ఉండాలని, విద్యా కాషాయకరణ, ప్రైవేటీకరణపై విద్యార్థులు ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రసాద్ పిలుపునిచ్చారు. తిరుపతి నగరంలో అఖిలభారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 89వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా అధ్యక్షులు నవీన్ కుమార్ అధ్యక్షతన శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో ఏఐఎస్ఎఫ్ 89వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రసాద్ పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమాలలో ఉద్భవించిన సమరశీల ఉద్యమాల సారధి, సూర్యుడు హస్తమించని బ్రిటీషు పాలకుల నుండి మన దేశాన్ని విముక్తి చేయడానికి బ్రిటీష్ పాలకులను తరిమికొట్టి స్వాతంత్రోద్యమంలో దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసి ఉద్యమాన్ని నిర్మించిన ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ అని తెలిపారు. సమరశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో నిమగ్నమైన అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ 88 సంవత్సరాలు పూర్తిచేసుకుని 89వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా విద్యార్థి మిత్రులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం తీసుకువచ్చి విద్యను ప్రైవేటీకరణ, కషాయీకరణ చేయడానికి కుట్ర చేస్తూ దేశానికి స్ఫూర్తిదాయకమైన పూలే,భగత్ సింగ్,అంబేద్కర్, పెరియర్,అల్లూరి సీతారామరాజు వంటి వారి జీవిత చరిత్రలను, డార్విన్ సిద్ధాంతాలను పాఠ్యాంశాల నుండి తొలగించి బ్రిటిష్ వారికి తొత్తుగా వ్యవహరించిన సావర్కర్ జీవిత చరిత్రను చేర్చి దేశ చరిత్రను వక్రీకరిస్తూ బాల్యం నుంచే విద్యార్థుల మెదడులోకి మతతత్వ భావజాలాన్ని నింపుతున్నారని అటువంటి నూతన జాతీయ విద్యా విధానం పట్ల విద్యార్థులందరూ ఏకతాటిపై కలసి పోరాటాలు చేయవలసిన అవసరం ఆవశ్యకత ఉందన్నారు. అదేవిధంగా గతంలో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు రద్దు చేసిన చంద్రబాబు నాయుడు తిరిగి అధికారంలోకి వచ్చారు కాబట్టి, యూనివర్సిటీలలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు. విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి సాయికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉదయ్ కుమార్ చిన్న, జిల్లా అధ్యక్షులు నవీన్ కుమార్, నగర అధ్యక్షులు హరికృష్ణ ఆఫీస్ బేరర్స్ వినయ్, సురేష్ యూనివర్సిటీ నాయకులుచంద్రనాయక్, మేఘన, నాయకులు భరత్ గణేష్ పవన్ సాయి మోహన్ తదితరులు పాల్గొన్నారు.



పట్టణంలోని కిసాన్ గల్లీకి చెందిన పల్సి రాజు తండ్రి పల్సి బాబు కుటుంబాన్ని సీనియర్ పాత్రికేయుడు పుప్పాల రాజు, తండ్రి పుప్పాల సుదర్శన్, ఇటీవల స్వర్గస్థులైనారు వారి కుటుంబ సభ్యులకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోస్లే మోహన్ రావ్ పటేల్ పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

*-భైంసా, ఆగష్టు 12 (నిఘా న్యూస్):*

# మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండలి

## అచ్చంపేట డిఎస్పి శ్రీనివాసులు




**అచ్చంపేట, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డ్రగ్స్ కి, గంజాయికి మాదకద్రవ్యాలకు యువత దూరం ఉండాలని సంబంధించిన వాల్ పోస్టర్లను డిఎస్పి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు, వర్ధం సైదులు, టౌన్ ఉపాధ్యక్షులు అజయ్ తరుణ్,ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు మహేష్ పాల్గొన్నారు.




నల్లకుంట డివిజన్ బిజెపి సీనియర్ నాయకురాలు హాస్టల్ విజయమ్మ భర్త మక్కాజీ రామ్ రాజ్ ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, కార్పొరేటర్ అమృత, సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్ రావులు హిందీ మహా విద్యాలయ్ లోని విజయమ్మ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి దివంగత మక్కాజీ రామ్ రాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

*-నల్లకుంట, ఆగస్ట్ 12 (నిఘా న్యూస్):*

# నేడు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ధర్మపురి, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మంగళవారం పంపిణీ చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ విప్,ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

# హర్ ఘర్ తిరంగ అభియాన్

## తిరంగ యాత్రలో పాల్గొన్న జిల్లా బిజేపీ అధ్యక్షులు గంట రవికుమార్




**వరంగల్, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** వరంగల్ ఉమ్మడి జిల్లాలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్ర బీజేవైఎం ఆదేశాలనుసారం హర్ ఘర్ తిరంగ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం వరంగల్ జిల్లా బీజేవైఎం అధ్యక్షులు ఎర్రగోళ్ల భరత్ వీర్ ఆధ్వర్యంలో తిరంగ యాత్ర పోచమ్మ మైదాన్ నుండి వరంగల్ రైల్వే స్టేషన్ వరకు 75 అడుగుల పొడవుతో వున్నా జాతీయ జెండాతో దాదాపు 300 మంది యువతతో తిరంగ యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో పోరాడి అమరులైన త్యాగాలను గుర్తు చేస్తూ, దేశాన్ని ఏకం చేయడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషిని దేశం ఎప్పుడూ గుర్తుంచుకుంటుందని, మన ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి చెందిన భారతదేశం దృక్పథాన్ని సాకారం చేసే దిశగా దేశాన్ని నడిపిస్తున్నారని ప్రతీ ఒక్కరిలో జాతీయ భావం పెంపొందించేందుకు బీజేపీ కృషి చేస్తోందన్నారు. ప్రతీ ఒక్కరు ఆగస్టు 15న తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు బీజేవైఎం కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



వేములకొండ గ్రామానికి చెందిన జిట్ట బోయిన నరసింహ జ్ఞాపకార్థం వారి తమ్ముళ్లు మల్లేశం, అశోక్ మృతుడి కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పులిపలుపుల రాములు ఎస్కే రసూల్ ఎరుపుల వెంకటేశం గన్నెబోయిన నరసింహ ఇంజమూరి శీను కాడిగళ్ల రవి బత్తుల యాదగిరి సలవద్రి చింటూ తదితరులు పాల్గొన్నారు.

*-వలికొండ, ఆగస్టు 12 (నిఘా న్యూస్):*

# విద్యార్థులకు గొడుగుల పంపిణీ

## వెన్నెల ఉమా రాణి ఫౌండేషన్ విరాళం



**పాలకుర్తి, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** పాలకుర్తి మండలంలోని చెన్నూరు గ్రామంలో విఆర్ (వెన్నెల ఉమా రాణి)ఫౌండేషన్ వ్యవస్థాపకులు మొలుగురి యాకయ్య గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, మహర్షి విద్యా మందిర్ ఆరో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు గొడుగులు పంపిణీ చేశారు. సోమవారామ్ స్కూల్ హెడ్ మాస్టర్ల తో కలిసి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార్ గౌడ్ చేతుల మీదుగా అందించారు, ఈ కార్యక్రమంలో కొడకండ్ల మార్కెట్ మాజీ చెర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ ఎంపీపీలు కారు పోతుల శ్రీను, గడ్డం యాక సోమయ్య, కో అపరేటివ్ వైస్ చైర్మన్ కారుపోతుల. వేణు గౌడ్, మాజీ సర్పంచ్ పుస్కురి. పార్వతి రాజేశ్వరరావు, ఎంపీటీసీ మాజీ పుస్కురి కళింగ రావు,నాయకులు బైర్ భార్గవ్, మదాస్ హరీష్, మొగుళ్ల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యం

## మండల అభివృద్ధి అధికారి గాలి యాదయ్య




**తాండూరు, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** ప్రజల సమస్యలు పరిష్కరించడానికే ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి గాలి. యాదయ్య వెల్లడించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి గాలి యాదయ్య అధ్యక్షతన ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. మండల తహసీల్దార్ వై.వెంకటేష్ తో పాటు వివిధ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి గాలి యాదయ్య మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ఆరు ఫిర్యాదులు అందాయని తెలిపారు. తమ పరిధిలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. తమ పరిధిలో లేని సమస్యలను ఉన్నతాధికారుల సమన్వయంతో సమస్యలను పరిష్కరించి, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రత్యేక కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి కార్యాలయం సూపరింటెండెంట్ విజయలక్ష్మి, క్షేత్రస్థాయి అంగన్వాడీ పర్యవేక్షణ అధికారిణి మీనాక్షి, తదితర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# బషీరాబాద్ లో పిఆర్టియు సభ్యత్వ నమోదు




**తాండూరు, ఆగష్టు 12 (నిఘా న్యూస్):** పిఆర్టియుఎస్ బషీరాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో బషీరాబాద్ మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలలోపి.ఆర్.టి.యుసంఘం జిల్లా గౌరవాధ్యక్షులు వెంకటరాంరెడ్డి అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని బషీరాబాద్ మండల పి.ఆర్.టి.యు సంఘం అధ్యక్షులు నరసింహారెడ్డి, గౌరవ అధ్యక్షులు రవికాంత్ వెల్లడించారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఏర్పడిన సమస్యలను వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తామని వివరించారు. ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మంజూరయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సంతోష్, రాష్ట్ర బాధ్యులు ఈశ్వర్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, రవికుమార్, మౌలానా, అయుబ్, బిక్షపతి, భీమప్ప, ఎల్లప్ప, రవీందర్ నాగరాజు, ముస్తఫా పాల్గొన్నారు.

# కోసిగి బస్ స్టాండ్ లో కుక్కల బెడద



**నారాయణపేట, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కోస్గి మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ లో కుక్కలు ప్రయాణికుల మధ్య తిరుగుతూ చిన్నపిల్లల దగ్గర నుంచి చేతిలో ఉన్న పదార్థాలను ఎత్తుకుపోతున్నాయి. ఎటువైపు నుంచి కుక్క వచ్చి కాటేస్తుందో అని భయాందోళనకు గురవుతున్నారు. ప్రణాళికలు సంబంధించిన అధికారుల నిర్లక్ష్యం వల్లనే కుక్కలు ప్రయాణికులు ఇబ్బందులు కలిగిస్తున్నాయని వారు ఆందోళన వ్యక్తపరిచారు.

## బీజేపీ రజక సెల్ కన్వీనర్ గా రాజేశ్వరి

### నియామక పత్రం అందజేసిన రాష్ట్ర బీజేపీ ఓబిసి మోర్చా అద్యక్షులు



**హైదరాబాద్, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఓబీసీ రజక సెల్ కన్వీనర్ గా బీజేపీ రాష్ట్ర నాయకురాలు రజక యువనేత మల్లేశ్వరపు రాజేశ్వరిని రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా అద్యక్షులు ఆనంద్ గౌడ్ నియమించారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ తనపై సంపూర్ణ విశ్వాసంతో రాష్ట్ర బీజేపీ అధినాయకత్వం రాష్ట్ర రజక సెల్ కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించినందున బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు కే.లక్ష్మణ్,రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డికి రాష్ట్ర ఓబీసీ మోర్చా అద్యక్షులు ఆనంద్ గౌడ్ కి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజయ్ గనాటేకి ధన్యవాదాలు తెలిపారు, అలాగే ఇటు బీజేపీకి అటు రజకులకు మద్య వారధిగా పనిచేస్తు రజక సమస్యల పరిష్కారం కోసం నావంతు కృషి చేస్తానన్నారు ,ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక బీజేపీ నాయకులు జూపల్లి రాజశేఖర్,సర్వేశ్ లు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల ఉద్యోగాల్లో.. దివ్యాంగులకు అవకాశం కల్పించాలి



**కంగ్టి, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** ఈరోజు కంగ్టి మండల దేగుల్వాడి కి చెందిన దివ్యాంగుల గ్రంథాలయ విద్యార్థులు భూరే లక్ష్మణ్, మచ్కురి భాస్కార్ ఇద్దరు తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్ సార్ గారిని కలిసి లెటర్ ఇచ్చి గ్రంథాలయా పోస్టులలో దివ్యాంగులకు అవకాశం కల్పించాలని కోరారు. అలాగే గత ప్రభుత్వం ఏ ఒక్క గ్రాంథాలయ పోస్టులు గానీ బ్యాక్లాగ్ పోస్టులుగానిభర్తీచెయ్యలేదు.అందువలనచాలాపోస్టులు మిగిలిపోయి ఉన్నాయని తెలిపారు. ఈ విషయంపై చైర్మన్ సానుకూలంగా స్పందించి తప్పకుండా మీ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు.

## ప్రేమ విఫలమై విద్యార్థి ఆత్మహత్య




**ఉప్పల్, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ విద్యార్థి ప్రేమ విఫలమై ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిలుకానగర్లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం చిలుకానగర్ లోని అబ్దుల్ కలాం విగ్రహం ప్రాంతంలో నివసించే సందం బిక్షపతి కుమారుడు సందం లోక్షిత్(18) డిగ్రీ చదువుతున్నాడు. సోమవారం తెల్లవారుజామున తండ్రి సందం బిక్షపతి బాత్రూం వెళ్లేందుకు లేచాడు. పెద్ద కుమారుడు లోక్షిత్ చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లుగా గుర్తించాడు. తన కుమారుడు మృతి పై తమకు ఎలాంటి అనుమానాలు లేవని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే పోలీసులు మాత్రం ప్రేమ విఫలమై ఆత్మహత్య చేసుకుని ఉంటాడని భావిస్తున్నారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ భూముల కబ్జాపై ప్రజావాణిలో ఫిర్యాదు



**బోడుప్పల్, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** మేడిపల్లి మండల సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో బోడుప్పల్ కార్పొరేషన్ లో ప్రభుత్వ స్థలములు అన్యకాంతం అవుతున్నాయని ఫిర్యాదు చేశారు. రచ్చ కిషన్ మాట్లాడుతూ బోడుప్పల్ కార్పొరేషన్ లో సర్వే.నెం-63/26-33, సర్వే.నెం- 3, ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తూ అక్రమ షెడ్లు, ఇండ్ల నిర్మాణం చేస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. బోడుప్పల్ కార్పొరేషన్ లో అక్రమ సెల్లార్లు, అక్రమ షెడ్లు వక్ఫ్ బోర్డ్ లో అక్రమ నిర్మాణంలో యదేచ్చగా నిర్మాణాలు జరుగుతున్నాయని, ఈ నిర్మాణాల వలన ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుందని వివరించారు. ప్రభుత్వ స్థలాలను కాపాడాలని జరుగుతున్న ఈ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతో పులివర్తి నాని భేటీ



**చంద్రగిరి, అగస్టు 12 (నిఘా న్యూస్):** వెలగపూడి సచివాలయంలోని సీఎం చాంబర్ లో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మర్యాదపూర్వకంగా కలసి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై వారు చర్చించారు.

## బౌద్ధ మహా స్థూపానికి అంతర్జాతీయ స్థాయి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**ఖమ్మం, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** జిల్లాలోని నేలకొండపల్లి బౌద్ధ మహాస్తూపాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చి దిద్దుతామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం నేలకొండ పల్లిలోని బౌద్ధ మహాస్థూపాన్ని,భక్త రామదాసు ధ్యానమందిరాన్ని సందర్శించారు.క్రీస్తు శకం రెండో శతాబ్దం నాటి బౌద్ధ స్థూపాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు వెంటనే రోడ్ మ్యాప్ తయారు చేసి డీపీఆర్ సమర్పించాలని అధికారులను ఆదేశించారు. నేలకొండపల్లి అంతర్జాతీయ స్థాయిని ఆకర్షించిందని,విదేశీ పర్యాటకుల తాకిడి కూడా ఎక్కువే ఉందని అన్నారు.ఈ కేంద్రంలో మరిన్ని వసతులు పెంచేందుకు కృషి చేస్తానన్నారు. భక్తరామదాస నివాస స్థలం,ధ్యాన మందిరాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అక్కడ నిర్మిస్తున్న ఆడిటోరియం పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్,జూపల్లి కృష్ణారావు, ఎంపీ రఘురామరెడ్డి,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిఘా ఎఫెక్ట్.. ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు






**అంబర్ పేట, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** "అంబర్ పేటలో అద్దెకు ఫుట్ పాత్ లు" అనే శీర్షికతో నిఘా తెలుగు జాతీయ దినపత్రికలో సోమవారం ప్రచురితమైన వార్త కథనానికి జిహెచ్ఎంసి సర్కిల్-16 అధికారులు స్పందించారు. బాగ్ అంబర్ పేట్ అజాం కాంప్లెక్స్ మూల మలుపులో, ఇతర ప్రాంతాల్లో కొంతమంది భవన యజమానులు తమ భవనాల ముందు ఉన్న ఫుట్ పాత్ లను అద్దెకు ఇచ్చి అక్కడ అక్రమ వ్యాపారాలు చేసుకునే దిశగా ప్రోత్సహిస్తున్నారు. అదేవిధంగా కొంతమంది రాజకీయ పార్టీలకు చెందిన చోట మోట నాయకులు ఫుట్ పాత్ లు తమ సొంతమైనట్లు వాటిని తోపుడు బండ్ల వ్యాపారులకు అద్దెకిచ్చి నెలవారీగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఫుట్ పాత్ ఆక్రమణల కారణంగా వాహనాలు పాదచారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు నిఘా జాతీయ దినపత్రికలో ఈ మేరకు వార్త కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన జిహెచ్ఎంసి డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమలత ఎన్ఫోర్స్మెంట్ బృందాలను అక్కడికి పంపించారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం జిహెచ్ఎంసి ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది అజాం కాంప్లెక్స్ ఎదురుగా ఫుట్ పాత్ పై ఏర్పాటుచేసిన సారిక చాట్ పాయింట్, శ్రీ జగదాంబ టిఫిన్స్ బండ్లను తొలగించి అక్కడి నుంచి తరలించారు.ఫుట్ పాత్ ఆక్రమణలపై వార్త కథనాన్ని ప్రచురించిన నిఘా తెలుగు జాతీయ దిన పత్రికకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.

# బమ్మెర పోతనలో గ్రంథాలయ దినోత్సవం



**పాలకుర్తి, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** గ్రంథాలయ పితామహుడు ఎస్.ఆర్ రంగనాథన్ జయంతి వేడుకలు పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలోని పోతన గ్రామ గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవం, గ్రంథాలయ పితామహుడు ఎస్సార్ రంగనాథన్ జయంతి వేడుకలను పోతన సాహిత్య కళావేదిక, బమ్మెర పోతన గ్రంథాలయం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షుడు మాన్యపు బుజేందర్, గ్రంథ పాలకుడు దేవసాని ఉపేందర్ లు రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎందరో జీవితాల్లో వెలుగులు నింపిన పుస్తక బండాగారం గ్రంథాలయమని ఆ గ్రంథాలయాల కోసం ఎంతో పరితపించి గ్రంథాలయాలను నెలకొల్పిన మహానుభావుడు గొప్ప వ్యక్తి అని రంగనాథన్ ను వారు కొనియాడారు. గ్రంథాలయాలు దేవాలయాలని, విజ్ఞాన ఘనులని విద్యార్థిని విద్యార్థులు యువకులు గ్రంథాలయాలను సందర్శించి సద్వినియోగం చేసుకోవాలని బుజేందర్ ఉపేందర్ లు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు లోకేష్ రుత్విక్, సందీప్ తరుణ్, నాగరాజు రాజేష్, శ్రీధర్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో తనిఖీలు నిర్వహించిన కమిషనర్



**తిరుపతి, అగస్టు 12 (నిఘా న్యూస్):** నగరంలోని పలు ప్రాంతాల్లో సోమవారం తెల్లవారు జాము నుంచి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్థానిక లీలామహల్ కూడలి సమీపంలో మస్టర్ పాయింట్ వద్ద ముఖ ఆధారిత హాజరును పరిశీలించారు. అరగంట లోపు ఆలస్యంగా వచ్చినా తప్పకుండా హాజరు నమోదు చేసి విధులకు వెల్లెలాచూడాలని, అంతకంటే ఎక్కువ సమయం లేటుగా వస్తె గైర్హాజరు అయినట్లు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. తిమ్మినాయుడు పాలెం సమీపంలో ప్రజల కోసం నూతనంగా పార్కు ఏర్పాటు చేసేందుకు స్థల పరిశీలన చేసారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా పార్కు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పాత కమిషనర్ బంగ్లా, పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. ఆజాది కా అమృత్ మహోత్సవంలో భాగంగా మంగళవారం నిర్వహించనున్న ర్యాలీ కొరకు ఎస్వీయూ స్టేడియంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డెప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రామిరెడ్డి, డి.ఈ. విజయకుమార్ రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డి.సి.పి. శ్రీనివాసులు రెడ్డి, ఏసిపి బాల సుబ్రమణ్యం, తదితరులు ఉన్నారు.

# మహిళ మెడలోంచి బంగారు గొలుసు చోరీ



**పెబ్బేరు, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** లేడీస్ కార్నర్ షాప్ నడుపుతున్న మహిళ మెడలోంచి బంగారు గొలుసును గుర్తుతెలియని లాక్కెళ్లిన ఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెబ్బేరు మండలం రంగాపురం గ్రామానికి చెందిన మేఘన లేడీస్ కార్నర్ క్లాత్ స్టోర్ నడుపుతుంది. సోమవారం సాయంత్రం గుర్తుతెలియని వ్యక్తి షాప్ దగ్గరకు వచ్చి రోల్డ్ గోల్డ్ చైన్ కావాలని అడిగాడు. ఆమెను మాటల్లో దించాడు. అకస్మాత్తుగా ఆమె మెడలో ఉన్న 4.5తులాల బంగారు గొలుసు (పుస్తెలతాడు) బలవంతంగా లాక్కొని వెళ్లాడు. ఆమె వెంటనే కేకలు వేయడంతో కొద్ది దూరం జాతీయ రహదారి వెట్కపు పరిగెత్తి బైక్ పెట్టుకొని ఇంకో వ్యక్తి ఉండగా ముందుగానే ప్లాన్ వేసుకున్నట్లు బైక్ పై పరారయ్యారు. ఈ సంఘటన పై ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డికి సమాచారం అందజేయగా డిఎస్పీ వెంకటేశ్వరావు, సిఐ రాంబాబు, ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని విచారణ జరిపారు.బాధితురాలు మందడి పద్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.



పాలకుర్తి మండలం నారబోయిన గూడెం భారత రాష్ట్ర సమితి గ్రామ శాఖ అధ్యక్షులు దోపతి రాంరెడ్డి వారి భార్య సరోజనమ్మ అనారోగ్యంతో హాస్పటల్ లో చూపించుకొని వారి ఇంటికి రాగా వారిని పరామర్శించి ఓదార్చిన మాజీ పాలకుర్తి జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాస్ రావు వారి వెంట గ్రామ సర్పంచ్ మాజీ మేడిద సమ్మయ్య గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

*-పాలకుర్తి, ఆగస్టు 12 (నిఘా న్యూస్):*

## మొక్కలు నాటిన విద్యార్థులు




**వరంగల్, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రభుత్వ వృత్తివిద్య జూనియర్ కళాశాల, హనుమకొండలో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ యూనిట్ II, యూనిట్ - II ల ఆధ్వర్యంలో సోమవారం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల ప్రాంగణంలోని పిచ్చి మొక్కలను, ముళ్ల పొదలను తొలగించి కళాశాల పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.శ్రీధర్ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఏలాంటి వ్యాధులు రావని, పర్యావరణం కలుషితం కాకుండా కాపాడుకున్న వారం అవుతామని మరియు ప్రతి ఒక్క వాలంటీర్ తమ నివాస పరిసరాల్లో విరివిగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించి వాతావరణ సమతుల్యతకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆర్. ప్రవీణ్ కుమార్, డాక్టర్ సవ్వాసి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల కొరత



**వలిగొండ, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల టాబ్లెట్స్ అందుబాటులో ఉంచాలని గ్రీవెన్స్ డే సందర్భంగా అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అన్ని సబ్ సెంటర్లలో డాక్టర్లు సిబ్బంది అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని కోరారు. పేద ప్రజలు కార్పొరేట్ హాస్పిటల్ లో చూపించుకోలేని పరిస్థితి ఉన్నదని అందుకోసం అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్ లో అన్ని రకాల టెస్టులు, మందులు సరిపడ సరఫరా చేయాలని ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక జిల్లా కో కన్వీనర్ బండారు నరసింహారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల ఓబిసి అధ్యక్షులు కనకాచారి ఆరూరు మాజీ సర్పంచ్ పోలేపాక చమ్మయ జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.

## పాలకుర్తిలో పంద్రాగస్టు క్రీడలు

### ప్రారంభించిన ఎంపీడీవో రాములు



**పాలకుర్తి, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంద్రాగస్టు క్రీడల సంబరాలలో బాగంగా జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష ఆదేశాల మేరకు పాలకుర్తి మండలం లో వివిధ ప్రభుత్వ డిపార్ట్మెంట్లకు చెందిన ఉద్యోగులు జర్నలిస్టులతో కలిసి సోమవారం ఎంపీడీవో ఏ.రాములు క్రీడా వారోత్సవాలను ప్రారంభించారు. క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, షటిల్, రన్నింగ్, లాంగ్ జంప్, వివిధ, క్రీడలను, ఉండగా క్రికెట్ మ్యాచ్ ఆడారు, క్రికెట్ మ్యాచ్ లో పంచాయతీ సెక్రటరీలు, పి ఈ టి టీచర్లు ఆడిన మ్యాచ్ లో ఐదు పరుగుల తేడాతో పంచాయతీ సెక్రెటరీల గ్రూప్ గెలుపొందారు, గెలుపొందిన క్రీడాకారులకు ఆగస్టు 15 న జిల్లా కలెక్టర్ చేదుల మీదుగా బహుమతి అందజేస్తారని తెలిపారు, ఈ క్రీడా వారోత్సవాలలో భాగంగా ఎంపీడీవో ఏ. రాములు, ఎంపీ ఓ.ఎస్ రవీందర్, ఎంఎన్ఓ. పోతుగంటి నర్సయ్య. వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు జర్నలిస్టులు పిఈటి లు సోమల్లు శ్రీనివాస్ గణేష్ అశోక్ మధు మంజుల తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి ఎస్పీతో ఎస్వీయూ రిజిస్ట్రార్ భేటీ



**తిరుపతి, అగస్టు 12 (నిఘా న్యూస్):** తిరుపతి ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు తో శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు సోమవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వారిరువురు చర్చించారు. రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన విశ్వవిద్యాలయం కావడంతో ఎస్వీయూలో శాంతిభద్రతల అంశానికి అధిక ప్రాధాన్యమివ్వాలని ఇరువురు నిర్ణయించారు. వర్సిటీలో ర్యాగింగ్ ఛాయలు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు రిజిస్ట్రార్ వివరించారు. ర్యాగింగ్, డ్రగ్స్ పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులను చైతన్యవంతం చేయాలని ఎస్పీ కోరారు. ఎస్వీయూలో నాణ్యమైన విద్యతో పాటుగా ఉద్యోగావకాశాల కల్పన పైనా దృష్టిసారిస్తున్నట్లు రిజిస్ట్రార్ పేర్కొన్నారు. ఎస్పీ,రిజిస్ట్రార్ మధ్య జరిగిన సుదీర్ఘ చర్చలో మరిన్ని కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి.



## ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స నామినేషన్

**విశాఖపట్నం, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బొత్స సత్య నారాయణ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయంలో ఆర్ఓ కి తన నామినేషన్ పత్రాలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, అరకు ఎంపీ శెట్టి తనుజారాణి విశాఖపట్నం కార్పొరేషన్ మేయర్ హరి వెంకట కుమారి మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## అంబర్ పేటలో 500 గజాల పార్క్ స్థలం కబ్జా

### ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన జైస్వాల్ గార్డెన్ సంక్షేమ సంఘం ప్రతినిధులు



**గోల్నాక, ఆగస్ట్ 12(నిఘా న్యూస్):** గోల్నాక డివిజన్ లోని జైస్వాల్ గార్డెన్ లో పార్కు కోసం కేటాయించబడిన 500 చదరపు గజాల స్థలాన్ని కొంతమంది కబ్జా చేశారని, ఆ స్థలాన్ని వారి చెర నుంచి విడిపించి కాలనీవాసులకు ఇప్పించాలని జైస్వాల్ గార్డెన్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రతినిధులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతి దివాకర్ ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రస్తుతం తొమ్మిది ఎకరాల విస్తీర్ణంలో ఉన్న జైస్వాల్ గార్డెన్ కాలనీలో ఆరు వేలకు పైగా జనాభా నివసిస్తుందని తెలిపారు. కాలనీలో కమ్యూనిటీ హాల్, మైసమ్మ దేవాలయం ఉందని, కానీ పిల్లలు ఆడుకునేందుకు వయోవృద్ధులు, మహిళలు సేద తీరేందుకు పార్కు లేదని వారు తెలిపారు. కాలనీ వెంచర్ వేసిన సమయంలో కాలనీలో నివాసయోగ్యం( పాత బావి బొంద ) కానీ 500 చదరపు గజాల స్థలాన్ని కాలనీ వెల్ఫేర్ కమిటీకి ఇస్తామని వెంచర్ డెవలప్మెంట్ చేసిన వారు రాతపూర్వకంగా హామీ ఇచ్చారని వారు గుర్తు చేశారు. అయితే పార్కు కోసం కేటాయించబడిన 500 చదరపు గజాల స్థలం చుట్టూ కొందరు ప్రహరీ గోడ నిర్మించి ఆక్రమించుకున్నారని వారు ఆరోపించారు. కబ్జాదారుల నుండి పార్కు స్థలాన్ని రక్షించి తమకు న్యాయం చేయాలని జైస్వాల్ గార్డెన్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో కోశాధికారి అనిల్ చారి, మైసమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షుడు రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి సిఐ దంపతులకు తప్పిన ప్రమాదం




**పాలకుర్తి, ఆగస్టు12 (నిఘా న్యూస్):** పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి దంపతులకు త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. సూర్యాపేటలోని ఓ ఫంక్షన్ కు హాజరై తిరిగి వస్తుండగా అర్వపల్లి మండలం ఆదివేముల వద్ద ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి ఓ హోటల్లోకి సీఐ కారు దూసుకెళ్లినట్లు సమాచారం.ఆదివారం రాత్రి 1:30 సమ యంలో సీఐ సెల్ఫ్ డ్రైవింగ్ చేస్తుండగా ఈ ఘటన చోటు చేసుకున్నట్లు సమాచారం. సీఐకి గాయాలు కాగా స్థానికుల సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకొని వారిని చికిత్స నిమిత్తం హైదరాబాదులోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు.

## కబ్జాదారులపై పోలీసులకు ఎమ్మార్వో ఫిర్యాదు

### రాజీ కోసం కాంగ్రెస్ నేతల ఎంట్రీ..!





**ఘట్కేసర్, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** ఘట్కేసర్ మండలంలోని కాచవాని సింగారంలో అక్రమ కట్టడాలను ఈనెల ఐదవ తేదీన రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. ప్రభుత్వ భూమి సూచిక బోర్డులను ఆర్ ఐ సాయిరాం రెవెన్యూ సిబ్బంది శ్రీనివాస్ తదితరులు ఏర్పాటు చేశారు. అనంతరం ప్రభుత్వ భూమి కబ్జాదారులపై కేసు నమోదు కోసం మేడిపల్లి పోలీసులకు తాసిల్దార్ ఫిర్యాదు చేశారు. అనంతరం రోజులు గడిచినా పోలీసులు మాత్రం ఈ సంఘటనపై మౌనంగా ఉండడం పట్ల కాచవాని సింగారం గ్రామంలో స్థానికులు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. ఈ వ్యవహారంపై పోలీసులు నిందితులను కఠినంగా శిక్షించే విధంగా దర్యాప్తును ముమ్మరం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. దీనిలో కొందరు అధికార పార్టీ నేతల హస్తముందని స్థానికులు ఆరోపించారు.

### గ్రామ కార్యదర్శులు...

# ఆ గ్రామంలోనే నివాసం ఉండాలి

- నిద్రలేచింది మొదలు పనిలో నిమగ్నమవ్వాలి
- వ్యవసాయశాఖ ఏఈవోలకూ ఇదే వర్తిస్తుంది
- వచ్చే సోమవారం నాటికి ఇది అమలు కావాలి
- గ్రామ కార్యదర్శులపై ఎంపీడీవోల పర్యవేక్షణ తప్పనిసరి



**ఖమ్మం, ఆగస్టు 12(నిఘా న్యూస్):** నిద్రలేచింది మొదలు పనిలో నిమ్మగమవ్వాలి ఏ గ్రామ పంచా యతీ కార్యదర్శి ఆ గ్రామంలోనే నివాసం ఉండి పనిచేయాలి అప్పుడే గ్రామంలో నెలకొన్న సమస్యలు స్థానిక స్థితిగతులపై పట్టుకలిగి ఉంటారు పాలేరు నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న పలు పంచా యతీ కార్యదర్శులపై ఫిర్యాదుల అందాయి మొదటి తప్పుగా మందలించి వదిలేయడం జరుగుతుంది. ఇదే పునరావృతం అయితే ఊరుకునేది లేదు వారికి ట్రాన్స్ ఫర్ అనేది ఉండదు శాఖాపరమైన చర్యలకు పూనుకోవాల్సి ఉంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గ్రామ కార్యదర్శులను హెచ్చరించారు. అలాగే వ్యవసాయ శాఖ ఏఈవోలు కూడా వారు పనిచేసే క్లస్టర్ పరిధిలోనే నివాసం ఉండాలని సూచించారు. ఓ గ్రామంలో నివాసం ఉంటూ మరో గ్రామంలో లేదా వేరే మండలం నుంచి ఇంకో మండలంలోని ఏదైనా గ్రామంలో పనిచేసే వారు తక్షణమే వారు పనిచేసే గ్రామాలకు నివాసం వెళ్లాలని ఆదేశించారు. వారం రోజుల్లోగా ఇది అమలు కావాలని డీపీవోకు సూచించారు. ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో ఖరీఫ్ పంటల సాగు, పారిశు ద్ధ్యం, అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా తొలుత నియోజక వర్గంలోని మేజర్ గ్రామ పంచాయతీలకు చెందిన కార్యదర్శుల నుంచి ఆయా గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశిం చారు. సమావేశ అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీల్లో డైనమిక్ గా పనిచేసే కార్యదర్శులను నియమించాలన్నారు. ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా లాంటి మేజర్ గ్రామ పంచాయతీల్లో అవసరాన్ని బట్టి మరో పంచాయతీ కార్యదర్శిని కూడా నియమించాలని సూచించారు. రాబోవు ఏడాదిలోపు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల సమస్య తీరుతుందని అత్యవసరమైనవి తన దృష్టికి తెస్తే తక్షణమే నిర్మాణం చేపట్టేలా చూస్తానని పేర్కొన్నారు. పలువురు సిబ్బంది కాసులకు కక్కుర్తి పడి పాఠశాలలకు 200మీటర్ల లోపు కూడా మద్యం దుకాణాలకు అనుమతి ఇచ్చారని వాటి వివరాలను సేకరించి వారిపై చర్యలకు ఉపక్రమించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### ప్రజలను వేధిస్తే టార్గెట్ చేస్తా

ఎవరి పని వారు చేసుకుంటూ పోతే ఎవరిని మందలించనని కానీ ఏదైనా పనికోసం ప్రజలు ఆయా గ్రామల్లో పనిచేస్తున్న ప్రభుత్వ సిబ్బంది దగ్గరికి వచ్చినప్పుడు వారికి ఆ పనిచేయకుండా వారి దగ్గర ఏదైనా ఆశించి ఇబ్బందులకు గురిచేసినట్లు తన దృష్టికి వస్తే ఆ సిబ్బందిని కానీ ఆ అధికారిని కానీ ఖచ్చితంగా టార్గెట్ చేస్తానని హెచ్చరించారు. ఆయా గ్రామపంచాయతీ పరిధిలో వికలాంగుల, వృద్ధాప్య, వితంతు మొదలగు పెన్షన్ కు అర్హులైన వారిని గుర్తించాలని, అనర్హులకు ఒకరికి కూడా పెన్షన్ ఇవ్వొద్దని అన్నారు. అర్హులకు ఎంతమందికి ఇవ్వడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని పొరపాటున ఒక అనర్హుడికి ఇచ్చినా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఆ అనర్హుడిని ఉదాహరిస్తూ అర్హత లేని వారు ఇంకెందరో పెన్షన్ తమకూ ఇవ్వాలని ఇబ్బందులకు గురిచేస్తారన్నారు. కావున వాటి మీద దృష్టి సారించాలని కార్యద ర్శులకు సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా అంగన్ వాడీలు, ఆశావర్కర్లను సమన్వయం చేసుకుని పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామంలోనూ తన సొంత ఖర్చుతో ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తానని త్వరలోనే అవి పూర్తవుతాయని తెలిపారు. వ్యవసాయశాఖ సిబ్బందితో మాట్లాడుతూ రైతు రుణమాఫీ ఎంత మందికి అందింది ఇంకెంతమందికి అందాలనే జాబితాను రూపొందించాలన్నారు. అందనివారికి ఏ రిమార్క్ కింద అందలేదో అనేది కూడా చెప్పాల న్నారు. పామాయిల్ సాగు, ఖరీఫ్ పంటలపై దృష్టిసారించాలని సూచించారు. రైతు వేదికల వద్ద రైతు సోదరులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కారించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్, జెడ్పీ సీఈవో, డీపీవో, డీఎల్ పీవో, ఎంపీడీవోలు,ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ అధికారులు,ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు,ఇతర శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు చేతికి కరీంనగర్ బస్ డిపో

- జేబిఎం సంస్థతో ప్రభుత్వ ఒప్పందం
- డిపోలోని డ్రైవర్లను ఇతర డిపోలలో సర్దుబాటు
- తొలి ఎలక్ట్రిక్ బస్సు డిపోగా కరీంనగర్




**కరీంనగర్‌టౌన్, ఆగస్టు 12 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) కరీంనగర్-2 డిపోను ప్రైవేట్ పరం చేస్తోంది. మెజర్స్ జేబీఎం అనే సంస్థకు ఈ డిపో నుంచి బస్సులను నడిపించేందుకు అగ్రిమెంట్ కుదుర్చుకున్నారు. ఈ డిపోలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టనున్నారు. ఇప్పటికే 35 ఎలక్ట్రిక్ బస్సులు డిపోకు చేరుకోగా ఆగస్టు 15 తర్వాత ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించే అవకాశం కనిపిస్తుంది. డిపో నుంచి ప్రస్తుతం ఆర్టీసీ 53 సొంత బస్సులు, 52 అద్దె బస్సులను ఆపరేట్ చేస్తుండగా 360 మంది ఉద్యోగులు ఈ డిపోలో పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఈ డిపోను ప్రైవేట్ పరం చేస్తుండడంతో ఈ బస్సులను, కండక్టర్లు మినహా ఇతర ఉద్యోగులను, ఇతర డిపోలకు పంపించి సర్దుబాటు చేస్తున్నారు. కండక్టర్లను డిపోను అద్దెకు తీసుకున్న జేబీఎం సంస్థలోనే పనిచేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆర్టీసీ కరీంనగర్-2 డిపోతోపాటు నిజామాబాద్, వరంగల్, నల్గొండ, సూర్యాపేట, హైదరాబాద్ టూ డిపోలను ప్రైవేట్ మేనేజిమెంట్‌కు అద్దెకు ఇచ్చి ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తొలి విడతలో కరీంనగర్‌కు 70 ఎలక్ట్రిక్ బస్సులు వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ పరం చేస్తున్న ఆరు డిపోలనుంచి 500 ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని నిర్ణయించారు. వీటిలో టైప్-3 ఎలక్ట్రిక్ బస్సులతోపాటు నాన్ ఏసీ ఇంటర్ సిటీ బస్సులు ఉన్నాయి. ఈ డిపోకు 80 ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించాలని నిర్ణయించినట్లు సమాచారం. డిపోకు ఇప్పటికే 11కేవీ విద్యుత్ లైన్లను వేశారు. 14 చార్జింగ్ పాయింట్లకుగాను 12 పాయింట్లను ఇప్పటికే నిర్మించారు. మూడు ఎలక్ట్రిక్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాల్సి ఉండగా రెండు ట్రాన్స్‌ఫార్మర్ల పనులు పూర్తయ్యాయి. త్వరలో మరో రెండు చార్జింగ్ పాయింట్లతోపాటు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈనెల 10నే ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించాలనుకున్నా 15వ తేదీ తర్వాత ప్రారంభించాలని ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించిందని సమాచారం. రాష్ట్రంలోనే తొలి ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన డిపోగా కరీంనగర్-2 డిపో నిలువనున్నది.

### ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ.. ఫిర్యాదు దారులపైనే

# కేసులు నమోదు చేస్తున్న పోలీసులు

### ఎస్సీ,ఎస్టీలపై జరుగుతున్న పలు అంశాలపై కమిషన్ కు ఫిర్యాదు



**మోత్కూరు, ఆగస్టు 12(నిఘా న్యూస్):** మోత్కూర్ మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్,యాదాద్రి జిల్లా ఎస్సి,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ సోమవారం రాష్ట్ర ఎస్సి,ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ని,కమిషన్ సభ్యులు జిల్లా శంకర్ ను హైదరాబాదు కమిషన్ కార్యాలయంలో కలిశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎస్సి,ఎస్టీలపై జరుగుతున్న పలు అంశాలు కమిషన్ కు తెలియచేశారు. ఎస్సీ,ఎస్టీ లపై అత్యాచారాల నివారణ చట్టంలో పొందుపరిచిన విధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి ఎస్సి,ఎస్టీ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సమావేశాలు నిర్వహించబడేవి.జిల్లాలో గత సంవత్సరం 25జులైన సమావేశం ఏర్పాటు జరిగింది. ఇప్పటి వరకు మళ్ళీ నిర్వహించలేదని,అందువల్ల జిల్లాలో ఎస్సి,ఎస్టీ కేసుల వివరాలు గాని బాధితులకు అందవలసిన రిలీఫ్, పునరావాసం సంబందించి ఎలాంటి సమాచారం తెలియడం లేదు. దీనివల్ల బాధితులకు సర్వత్ర న్యాయం జరుగడం లేదని సంబంధిత అధికారి నిర్లక్ష్యంతో ఎస్సి,ఎస్టీల సమస్యల పై పూర్తి స్థాయిలో దృష్టి సారించక పోవడంతోనే జిల్లాలో ఎస్సి,ఎస్టీలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రతి నెల చివరి రోజున ప్రతి మండలంలోని ఒక గ్రామంలో తహసిల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించే పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమాలను మొక్కు బడిగా నిరహిస్తూ అట్టి కార్యక్రమాలకు అధికారులు ఒక్కరిద్దరూ మినహా ఎవ్వరు పాల్గొనడం లేదని,అస్సలు తహసిల్దార్ లే పాల్గొనడం లేదని విటన్నింటికి జిల్లా షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ అధికారి నిర్లక్ష్యంగా ఉన్నారని తెలియచేశారు. జిల్లాలో పలు సమస్యలపై ఎస్సి,ఎస్టీ బాధితులు పోలిస్టేషన్ కి వెళ్లి పిర్యాదులు చేస్తే నిందితులపై చిన్న చిన్న సెక్షన్స్ తో కేసులు చేసి స్టేషన్ బెయిల్ ఇస్తూ బాధితులు కేసులు విరమించుకునేలా చేస్తూ బాధితుల పైన కూడా కేసులు పెడుతున్న విషయాలు తెలియాచేస్తూ ఎస్సి,ఎస్టీలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

### ప్రతి మండలంలో...

# వినియోగదారుల సంఘం ఉండాలి

### క్యాట్కో చైర్మన్ వేముల గౌరీ శంకర్




**మోత్కూరు, ఆగస్టు 12(నిఘా న్యూస్):** తెలంగాణ వినియోగదారుల సంఘాలను బలోపేతం చేయడానికి కృషిచేసిన మోత్కూర్ పట్టణానికి చెందిన తెలంగాణ వినియోగదారుల సమాఖ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పోచం సోమయ్యను నాగార్జునసాగర్‌లో శని, ఆదివారాల జరిగిన వినియోగదారుల సంఘాల సమైక్య (క్యాట్కో) దశాబ్ది ఉత్సవాల చైతన్య సదస్సులో క్యాట్కో రాష్ట్ర అధ్యక్షులు వేముల గౌరీ శంకర్,నల్లగొండ జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు,జిల్లా ఫుడ్ ఇన్ స్పెక్టర్ స్వాతి ఘనంగా మెమెంటో, సాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా క్యాట్కో రాష్ట్ర చైర్మన్ వేముల గౌరీ శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వినియోగదారుల సంఘాల స్థాపన, వినియోగదారులలో మార్కెట్లో జరిగే వస్తు సేవల మోసాలు,ఆన్ లైన్ మార్కెట్ మోసాలు, సైబర్ నేరాలు తదితర మోసాలపై వినియోగదారులలో చైతన్యం తీసుకురావడానికి తెలంగాణ కన్స్యూమర్ టైమ్స్ మాస పత్రికను స్థాపించి వినియోగ దారులలో చైతన్యం నింపడానికి సోమయ్య కృషి చేశాడని అన్నారు. రాబోయే రోజులలో రాష్ట్రంలో వినియోగదారుల సంఘం లేని మండలం ఉండకూడదని, దీనికోసం క్యాట్కో రాష్ట్ర కమిటీ సభ్యులు పూర్తిస్థాయిలో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్యాట్కో రాష్ట్ర అధ్యక్షులు శంకర్ లాల్ చౌరాస్య, రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మామిడి భీమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీలో మాల మహానాడు ధర్నా

### నాగర్ కర్నూలు కాంగ్రెస్ ఎంపీ మల్లు రవిని కలిసిన అచ్చంపేట నేతలు



**అచ్చంపేట, ఆగస్టు 12(నిఘా న్యూస్):** వర్గీకరణ వ్యతిరేక ఉద్యమంలో భాగంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మూడు రోజుల ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న అచ్చంపేట డివిజన్ మాలమహానాడు నాయకులు. తదనంతరం తెలంగాణ భవనంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిని మర్యాద పూర్వకంగా కలిసి ఎస్సీ వర్గీకరణ గురించి మాట్లాడడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కలముల బాలస్వామి, ఉపాధ్యక్షులు ఎల్లికంటి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నాగిల్ల బాలచంద్రయ్య, కోశాధికారి నరేందర్, ప్రచార కార్యదర్శి తెల్లి శ్రీధర్, సీనియర్ నాయకులు దివాకర్, ఎనుపోతుల అనిల్,జాతీయ యువజన ఉపాధ్యక్షులు పెర్ముల రాజేష్, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, గంధం స్వామి జిల్లా నాయకులు మద్దెల ఆనంద్, సిద్దాపూర్ చెన్నయ్య,సంఘి ప్రహలాద్, యాట స్వామి,నాగిళ్ళ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నల్లచెరువు కబ్జాలపై హైడ్రాకు ఫిర్యాదు

- నల్ల చెరువు నుండి పీర్జాదిగూడ వెళ్లే కాలువలు మాయం
- వారం రోజుల్లో నల్ల చెరువును సందర్శించేందుకు హైడ్రా సమ్మతం



**ఉప్పల్, ఆగస్టు 12( నిఘా న్యూస్):** ఉప్పల్‌లోని నల్లచెరువు మూడు వైపులా కబ్జాకు గురయిం దని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కబ్జాదారులపై చర్యలు తీసుకొని నల్లచెరువును కాపాడాలని కోరారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను పరమేశ్వ ర్‌రెడ్డి సోమవారం కలిసి ఉప్పల్ నల్లచెరువులో కబ్జాలపై వినతిపత్రం అందచేశారు. చెరువు పరిరక్షణకు తగు చర్యలు వెంటనే తీసుకోవాలని పరమేశ్వర్‌రెడ్డి కోరారు. నల్లచెరువును పూర్తి స్థాయిలో ఏనాడు ప్రభుత్వ సంస్థలు సర్వే చేయలేదన్నారు. ఒకప్పుడు సుమారు 100 ఎకరాలకు పైగా ఉన్న నల్లచెరువు నేడు సగానికి పైగా కబ్జాకు గురయిందన్నారు. ఈ నల్లచెరువు ఉప్పల్, మేడిపల్లి మండలాల పరిధిలో ఉందన్నారు. రెండు మండలాల రెవెన్యూ అధికారులు పట్టించుకోక పోవడంతో చెరువు కబ్జాకు గురవుతూ వచ్చిందన్నారు. గత ప్రభుత్వంలో చెరువు అభివృద్ధి, సుందరీకరణ పేరుతో చెరువులో సరిహద్దులను నిర్ధారణ చేయకుండానే చెరువు మధ్యలో నుంచి కట్ట నిర్మాణం చేశారన్నారు. ఇదే అదునుగా గత ప్రభుత్వంలోనే కొందరి ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ పెద్దల అండతో కొందరు బీఆర్ఎస్ నాయకులు చెరువును కబ్జా చేసి నిర్మాణాలను చేపట్టారన్నారు. నల్లచెరువు పరిరక్షణకై త్వరలోనే ఉప్పల్‌కు రానున్నట్టుగా కమిషనర్ తెలిపారని పరమేశ్వర్‌రెడ్డి చెప్పారు. కాగా నల్లచెరువు నుండి పీర్జాదిగూడ చెరువులో కలిసే దశాబ్దాల నాటి కాలువను సైతం కబ్జాదారులు పూర్తిగా మూసివేశారని ఈ వ్యవహారంలో టిఆర్ఎస్ నేతలు చురుకుగా వ్యవహరించారని ఆరోపణలు ఉన్నాయి.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com